తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

శనివారం

17 అక్టోబర్ 2026


### ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు

## ప్రజలు, రైతులు సహకరించాలి



**సిద్దిపేట బ్యూరో, అక్టోబర్ 16 (జనంసాక్షి):** గతంలో ప్రధాని మోదీ పిలుపుతో కరోనా మహమ్మారిని ఎదుర్కొన్నట్లే, ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రజలు, రైతులు సహకరించాలని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కోరారు. శుక్రవారం దుబ్బాక నియోజకవర్గంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డితో కలిసి 2బీహెచ్‌కే ఇళ్ల పట్టాలను 2,111 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అలాగే 179 మంది కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.1.79 కోట్ల విలువైన చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ కె.హైమావతి, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- 310 కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై చట్టబద్ధ హక్కులు
- ఆదర్శనగర్ అభివృద్ధికి రూ.2 కోట్లు.. నగరంలో రూ.603 కోట్లతో భూగర్భ మురుగునీటి వ్యవస్థ

మిగతా 10లో..





**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 15 (జనంసాక్షి):** పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్‌లోని క్రిస్టియన్ పల్లి, ఆదర్శనగర్ ప్రాంతాలకు చెందిన 310 మంది డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు అన్నపూర్ణ గార్డెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. **ఈ సందర్భంగా యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...** 523 సర్వే నంబర్ పరిధిలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించి 310 కుటుంబాలకు చట్టబద్ధమైన హక్కులు కల్పించడం సంతోషంగా ఉందన్నారు. గతంలో ఇళ్లు పొందినప్పటికీ సరైన ధ్రువపత్రాలు లేక లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, భవిష్యత్తులో న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా అన్ని అంశాలను పరిశీలించి పట్టాలు అందిస్తున్నామని తెలిపారు.



ఆదర్శనగర్ కాలనీ అభివృద్ధికి త్వరలో రూ.2 కోట్లతో పనులు చేపడతామని ప్రకటించారు. అవసరాన్ని బట్టి అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక

## మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు కొత్త బార్లకు లక్కీడ్రా ద్వారా ఎంపిక

### మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ, దేవరకద్ర మున్సిపాలిటీలో బార్ల ఏర్పాటుకు డ్రా



**మహబూబ్‌నగర్ బ్యూరో అక్టోబర్ 15(జనం సాక్షి);** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 41 బార్ల ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ చేయగా, దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 12వ తేదీతో ముగిసింది. ఒక్కో దరఖాస్తుకు రూ.లక్ష చొప్పున నాన్-రిఫండబుల్ ఫీజును దరఖాస్తుదారులు చెల్లించారు. ఇందులో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాకు రెండు కొత్త బార్లు కేటాయించారు.

ఈ రెండు బార్ల ఏర్పాటుకు శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా లక్కీ డ్రా నిర్వహించి ఎంపిక ప్రక్రియను పూర్తి చేశారు. మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ పరిధిలోని బార్‌కు





సంబంధించి మొత్తం 78 దరఖాస్తులు, దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలోని బార్‌కు 90 దరఖాస్తులు అందాయి.

లక్కీ డ్రా ద్వారా మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ పరిధిలో బార్ ఏర్పాటుకు టోకెన్ నంబర్ 34 కలిగిన కొంగు రాజయ్య ఎంపికయ్యారు. దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలో బార్ ఏర్పాటుకు టోకెన్ నంబర్ 53 కలిగిన జంగ నగేష్ ఎంపికయ్యారు.

ప్రభుత్వం నిర్ణయించిన వార్షిక లైసెన్స్ ఫీజు ప్రకారం మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ పరిధిలోని బార్‌కు రూ.40 లక్షలు, దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలోని బార్‌కు రూ.32 లక్షలుగా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్. బి హరిప్రియ,అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ జి.శ్రీనివాస్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సైనికుల్లా పనిచేసి గజ్వేల్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

- జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి
- పీఏసీఎస్ చైర్మన్‌గా ఉమన్నగారి భాస్కర్‌రెడ్డి ప్రమాణ స్వీకారం

మిగతా 10లో..

**తూప్రాన్, అక్టోబర్ 16 (జనంసాక్షి):** కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని రాష్ట్ర మంత్రి, మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం తూప్రాన్‌లో పీఏసీఎస్ చైర్మన్‌గా ఉమన్నగారి భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా ఎరుకల నర్సింహ, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...** పార్టీలో వర్గాలు ఉన్నప్పటికీ ఎన్నికల సమయంలో అందరూ ఐక్యంగా పనిచేసి గజ్వేల్‌లో కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలతో పాటు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. సిద్దిపేట జిల్లాకు 1,700 ఇందిరమ్మ ఇళ్లను





మంజూరు చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు అల్పాహారం, సన్నబియ్యం పంపిణీ, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను ప్రస్తావించారు. బీఆర్ఎస్ పాలనపై విమర్శలు చేశారు. **మెదక్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ..** కాంగ్రెస్ కార్యకర్తలకు పార్టీ గుర్తింపు ఇస్తోందని, గజ్వేల్‌లో పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్‌కు బలమైన క్యాడర్ ఉందని, ఐక్యంగా పనిచేస్తే విజయం సాధించవచ్చని అన్నారు. రాష్ట్ర నాయకుడు చిట్కుల మైపాల్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ

## మూడు గ్రామాల్లో మోడల్ అంగన్వాడీ కేంద్రాలు..

### బసంతి ఫౌండేషన్ సేవలు అభినందనీయం: కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి, అక్టోబర్ 16 (జనంసాక్షి):** జిల్లాలోని మూడు గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలను ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దుతున్న బసంతి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కొనియాడారు.

వనపర్తి మండలంలోని పెద్దగూడెం తాండ, పెద్దగూడెం గ్రామాల్లో బసంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆధునికీకరిస్తున్న అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ డి. సునీతారెడ్డితో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు అజయ్ కేంద్రాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను వారికి వివరించారు.

ప్రస్తుతం ఉన్న అంగన్వాడీ భవనాలకు మరమ్మతులు చేపట్టడంతో పాటు కొత్త కిటికీలు, తలుపులు, ఫ్లోరింగ్ టైల్స్, ఆధునిక వంటగది, ఫ్రిజ్, టీవీ, చిన్నారులకు ఆట వస్తువులు, కిచెన్ గార్డెన్ తదితర సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ రెండు గ్రామాలతో పాటు మంగంపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని కూడా ఆధునికీకరించి అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను అన్ని సౌకర్యాలతో కూడిన మోడల్ కేంద్రాలుగా తీర్చిదిద్దడం



వల్ల చిన్నారులకు మెరుగైన వాతావరణంలో విద్య, పౌష్టికాహారం అందించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల హాజరు శాతాన్ని రెట్టింపు చేసేలా అంగన్వాడీ టీచర్లు, గ్రామ సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, ఎంపీడీవో, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు కోతలు.. సాగునీటి కొరత

- కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు: గోలి శ్రీనివాస్‌రెడ్డి
- ఎల్లికల్ సబ్‌స్టేషన్,కేఎల్ఐ కాలువల పరిశీలన..
- విద్యుత్,సాగునీరు అందించాలని డిమాండ్

మిగతా 7లో..



**కల్వకుర్తి, అక్టోబర్ 16(జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వపాలనలో రైతులు విద్యుత్ కోతలు, సాగునీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారంకల్వకుర్తి మండలంఎల్లికల్ గ్రామపంచాయతీ పరిధిలోని విద్యుత్ ఉపకేంద్రాన్ని సందర్శించి సరఫరా పరిస్థితిని పరిశీలించారు.అనంతరం కేఎల్ఐ కాలువల్లో నీటి లభ్యతను పరిశీలించి సాగునీటి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు 24 గంటల విద్యుత్,సాగునీరు అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు.ఒకవైపు విద్యుత్ కోతలు, మరోవైపు సాగునీటి కొరతతో రైతులు పంటలను కాపాడుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ఎల్‌నినో పరిస్థితులను సాకుగా చూపకుండా రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.కేఎల్ఐ కాలువల ద్వారా సాగునీరు అందించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు.రైతులకు న్యాయం జరిగే

# పోషణ మహోత్సవంలో సోమక్కపేట పాఠశాల సత్తా...

- జిల్లా స్థాయిలో బెస్ట్ అవార్డు...!
- న్యూట్రిషన్ డేలో అత్యుత్తమ ప్రదర్శనకు గుర్తింపు
- కలెక్టర్ ప్రతిమ సింగ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఎంఈఓ పి.విట్టల్

**చిలప్‌చేడ్, 16అక్టోబర్ (జనంసాక్షి):** మెదక్ జిల్లాస్థాయిలో నిర్వహించిన పోషణ మహోత్సవంలో చిలప్ చేడ్ మండలంలోని సోమక్కపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉత్తమ ప్రతిభ కనబరిచి బెస్ట్ అవార్డును కైవసం చేసుకుంది. సెప్టెంబర్ 19, 2026న నిర్వహించిన న్యూట్రిషన్ డే కార్యక్రమంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినందుకు ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించింది. జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ చేతుల మీదుగా మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) పి.విట్టల్ పాఠశాల తరపున అవార్డును అందుకున్నారు.




విద్యార్థుల్లో పౌష్టికాహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం, సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పెంపొందించడం వంటి అంశాల్లో పాఠశాల చేసిన కృషికి ఈ అవార్డు గుర్తింపుగా నిలిచింది. ఉపాధ్యాయులు, విద్యార్థుల సమష్టి కృషితో జిల్లాస్థాయిలో ఉత్తమ గుర్తింపు పొందడం పాఠశాలకు గర్వకారణంగా మారింది. ఈ సందర్భంగా అవార్డు సాధనకు కృషి చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులను పలువురు అభినందించారు. భవిష్యత్తులోనూ విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం, సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. సోమక్కపేట పాఠశాలకు జిల్లాస్థాయిలో ఉత్తమ అవార్డు లభించడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## భారతీయ జనతా పార్టీ దళితమోర్చా మండల అధ్యక్షునిగా పొన్నాల శంకర్

- నూతన కమిటీ కార్యవర్గం నియామకం



**కోహెడ, అక్టోబర్ 16 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ దళితమోర్చా మండల అధ్యక్షుడిగా మండలంలోని తీగలకుంటపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పొన్నాల శంకర్ నియామకమయ్యారు.

బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వేంకటేశం, బిజెపి మండల అధ్యక్షుడు జాలిగం రమేష్ ల ఆదేశానుసారంగా శుక్రవారం నూతన కార్యవర్గాన్ని నియమించి ప్రకటించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సారథ్యంలో మండలంలోని షెడ్యూల్ కులాల ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటం చేసేందుకు, భారతీయ జనతా పార్టీ బలోపేతానికి నేను, బిజెపి దళితమోర్చా మండల కమిటీ నూతన కార్యవర్గం పని చేస్తుందని శంకర్ తెలిపారు.

నా నియామకానికి సహకరించిన వారందరికీ పేరు పేరున శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## చిరుధాన్యాల సాగు వైపు మొగ్గు చూపండి

**అలిరాజ్‌పేటలో రాగి పంటను పరిశీలించిన వ్యవసాయాధికారి**



**జగదేవ్‌పూర్, అక్టోబర్ 16 (జనంసాక్షి):** ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల కారణంగా రైతులు చిరుధాన్యాల సాగువైపు మొగ్గుచూపాలని జగదేవ్‌పూర్ మండల వ్యవసాయాధికారి యు. వసంతరావు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని అలిరాజ్‌పేట గ్రామంలో ఎనుగుల కిష్టారెడ్డి సాగుచేసిన రాగి పంటను క్షేత్రస్థాయిలో సందర్శించి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాగి పంట ఎదుగుదల, పంట ప్రస్తుత స్థితి, సాగు విధానాలను పరిశీలించారు. పంట సాగులో అనుసరిస్తున్న పద్ధతులు, ఎదురవుతున్న సమస్యలు తదితర వివరాలను తెలుసుకున్నారు. రాగి వంటి చిరుధాన్యాల సాగు ద్వారా పోషకాహార భద్రతను పెంపొందించడంతో పాటు, పంటల వైవిధ్యీకరణకు ప్రోత్సాహం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. రైతులు ఎల్‌నినో నేపథ్యంలో చిరుధాన్యాల సాగుపై ఆసక్తి పెంచుకొని, వ్యవసాయ శాఖ సూచనలను పాటిస్తూ సాగు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు కిష్టారెడ్డి, రాచమల్ల కిష్టయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న ఘనాపూర్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం

**నూతన ప్రయాణ ప్రాంగణం, రెండు ఇందిరమ్మ ఇళ్లు, సీసీ రోడ్డు ప్రారంభం**



**కొల్చారం, అక్టోబర్ 16 (జనంసాక్షి):** మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనాపూర్ గ్రామంలో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నూతన ప్రయాణ ప్రాంగణంతో పాటు, నూతనంగా నిర్మించిన రెండు ఇందిరమ్మ ఇళ్లను, సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు.

అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కల సాకారమవుతోందని పేర్కొన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు గృహ వసతి కల్పించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు కృషి చేయాలని పలువురు అభిప్రాయపడ్డారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పేద కుటుంబాలకు భద్రతతో కూడిన నివాసాన్ని అందించడంతో పాటు, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ముత్యం గారి గోవర్ధన్, అప్పాజీపల్లి సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజిని), హంసన్‌పల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్, రాంపూర్ సర్పంచ్ నెల్లిరాజు సంగమేశ్వర్, కాంగ్రెస్ నాయకులు ఎనిగండ్ల ప్రవీణ్ రెడ్డి, రంగంపేట రాజా గౌడ్,అచ్చన్నపల్లి శ్రీరాములు, గుండె కృష్ణ, అప్పాజీపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు పహాజి పాషా, వార్డు సభ్యుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీమాతగా.. వనదుర్గమ్మ



**పాపన్నపేట, అక్టోబర్ 16 (జనంసాక్షి):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. వనదుర్గా క్షేత్రంలో,గోకుల్ షెడ్ లో ఉత్సవాలు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. 6వ రోజు శుక్రవారం షష్టి (మూల నక్షత్రం) సందర్భంగా వనదుర్గమ్మను సరస్వతీ మాతగా (కాత్యాయని) రూపంలో, తెలుపు రంగు వస్త్రాలంకరణ,వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. అర్చకులు మాతకు విశేష పూజలు చేపట్టారు.

## ఆలయపునఃనిర్మాణం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనలో ఎంపీ డీకే అరుణ



**రాజాపూర్, అక్టోబర్ 16(జనంసాక్షి):** మహబూబ్ నగర్ జిల్లా రాజాపూర్ మండల పరిధిలోని చొక్కంపేట గ్రామంలో వెలసిన శ్రీ స్వయంభూ లక్ష్మీ సమేత తిరుమలనాథ స్వామి ఆలయ పునర్నిర్మాణం, గరుడ ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాన్ని ఏర్పాటు చేసిన చించోడు అభిమన్యు రెడ్డి. శుక్రవారం జరిగిన ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్య అతిథితులుగా ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో చొక్కంపేట సర్పంచ్ అలివేలు ఆంజనేయులు, కొర్ర తాండా సర్పంచ్ జ్యోతి హథిరాం,రాఘవాపూర్ సర్పంచ్ అనూషామల్లేష్, కుత్నేపల్లి సర్పంచ్ సౌభాగ్య లక్ష్మి రమేష్ , దోండ్లపల్లి సర్పంచ్ నర్సింహులు, కత్తెర కృష్ణయ్య, ఉమ్మడి బాలానగర్ మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో అందరూ చల్లగా ఉండాలి

- బిఆర్ఎస్ యువత విభాగం అధ్యక్షులు కోనాపూర్ సంతోష్ రావు



**కొల్చారం, అక్టోబర్ 16(జనంసాక్షి):** దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ చల్లగుండాలని బిఆర్ఎస్ యువత విభాగం అధ్యక్షులు సంతోష్ రావు కోరారు. దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సంతోష్ రావు శుక్రవారం సాయంత్రం కొల్చారం, వెంకటాపూర్ గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కొల్చారంలోని శివాలయం, వీరభద్ర ఆలయం, వెంకటాపూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన దేవి మంటపాలలో సరస్వతి దేవి రూపంలో ఉన్న అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు. అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. సంతోష్‌రావు తనవంతు కానుకగా అమ్మవారి మంటపాలకు నగదు సహాయం అందజేశారు. అనంతరం పలువురు నాయకులు సంతోష్ రావును ధనరాజ్ రవీందర్ సురేష్ లాను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాణి గోపి, మాజీ ఉపసర్పంచులు చెన్నయ్య, చిన్న రాములు, కృష్ణ, వార్డు మెంబర్లు శేఖర్ సత్యనారాయణ, లక్ష్మి కిష్టయ్య, రాణి శ్రీధర్, నాయకులు పాండ్ర వెంకటేశం, ఆకుల సిద్ధి రాములు, భాస్కర్, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్ గౌడ్, ఆంజనేయులు, అశోక్, యువకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**కృష్ణ, అక్టోబర్ 16 (జనంసాక్షి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి, సోషల్ మీడియాలో పోస్టులు ప్రచారం చేసిన విజయ్ కృష్ణపై కఠిన చర్యలు తీసుకోవాలని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ నాయకులు డిమాండ్ చేశారు. అంబేద్కర్‌ను అవమానించేలా ప్రచారం చేస్తూ కులాలు, మతాల మధ్య వైషమ్యాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు.

పోలీసులు కేసు నమోదు చేసినప్పటికీ నిందితుడిని రిమాండ్‌కు తరలించకపోవడాన్ని వారు వ్యతిరేకించారు. సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన అంబేద్కర్‌ను అవమానించడం తగదని పేర్కొన్నారు. వెంటనే విజయ్ కృష్ణను రిమాండ్‌కు తరలించాలని, లేనిపక్షంలో నియోజకవర్గవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముడుమాల్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఓబ్లేష్, ఉపాధ్యక్షుడు బ్యాగరి నరేష్, ప్రధాన కార్యదర్శి జక్లేర్ పరుశురామ్‌తో పాటు యువరాజు, మహేందర్, దేవేందర్, హన్మంతు, తిరుమలేష్, లక్ష్మణ్, గోపాల్, బాలరాజ్, తిమ్మప్ప, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పోషణ అభియాన్‌లో
# చిలప్‌చేడ్‌కు అరుదైన గుర్తింపు

- మునగ ఉత్పత్తుల ప్రోత్సాహం..
- మహిళా సంఘాల కృషికి కలెక్టర్ ప్రశంసలు



**చిలప్‌చేడ్, అక్టోబర్ 16 (జనంసాక్షి):** జిల్లాస్థాయి పోషణ అభియాన్ కార్యక్రమంలో మెదక్ జిల్లా చిలప్‌చేడ్ మండలానికి ప్రత్యేక గుర్తింపు లభించింది. మునగ ఉత్పత్తుల ప్రోత్సాహం, మహిళా సంఘాల అభివృద్ధి, సామాజిక ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్న ఎస్‌వీఈపీ ప్రాజెక్టును అధికారులు ప్రశంసించారు. ఈ సందర్భంగా చిలప్‌చేడ్ ఏపీఎం గౌరీశంకర్‌కు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మెమెంటో అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు, ఇతర జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పండుగ వేళ విద్యుత్ కోతలతో ప్రజల ఇబ్బందులు...

**పెద్ద శంకరంపేట, అక్టోబర్ 16 (జనంసాక్షి):** పెద్ద శంకరంపేట మండలంలో సందడి పూర్తంగా జరగాల్సిన పండుగ వేళ మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో అకస్మాత్తుగా తలెత్తిన తీవ్ర విద్యుత్ కోతలు ప్రజలను వ్యాపారస్తులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. పండుగ వేళ కరెంట్ సరఫరాలో ఏర్పడిన అంతరాయంతో నాన్న తండాలు పడాల్సి వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారులు బంద్. తీవ్ర నష్టం. బతుకమ్మ, దసరా పండుగ సీజన్ కావడంతో పెద్ద శంకరంపేట ప్రధాన వీధుల్లోని బట్టల దుకాణాలు కిరణా షాపులు ఇతర వాణిజ్య సముదాయాలు కొనుగోలుదారులతో ఆడాలి కళకళలాడాలి. అయితే ఈ కవర్స్‌లోనూ పిక్ అవర్స్ లోను పదే పదే విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో వ్యాపారులు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇన్వెటర్లు జనరేటర్ల సౌకర్యం లేని చిన్న వ్యాపారస్తులు చీకట్లోనే గడపాల్సిన పరిస్థితి వస్తుంది. మరోవైపు శీతల పానీయాలు డైరీ ఉత్పత్తులు పాడై పోయే పదార్థాల విక్రతలు విద్యుత్ లేక భారీగా నష్టపోవాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు.

**అంధకారంలో పండగ సంబరాలు...**



ఇలలో పండుగ పిండి వంటలు చేసుకుని సమయానికి, కుటుంబ సభ్యులంతా కలిసి పండుగను ఆనందంగా గడపాల్సిన వేల కరెంటు కోతలు తీవ్ర నిరాశను మిమ మిగులుస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. సాయంత్రం, రాత్రివేళలో ఉక్కపోతలతో వృద్ధులు చిన్నారులు సైతం అల్లాడిపోతున్నారు. సాయంత్రం వేళలో కరెంటు కోతలతో వీధులన్నీ అంతగా అంధకారం లోకి వెళ్ళిపోతున్నాయని కనీసం రాకపోకలు సాగించడానికి కూడా ఇబ్బందికరంగా మారుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణం అంటూ ప్రజల ఆరోపిస్తున్నారు. పండగ సమయాల్లో ఎటువంటి అంతరయాలు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన ట్రాన్స్కో అధికారులు నిర్లక్ష్యంగా వివరించడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని ప్రజలు మండిపడుతున్నారు.

ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పెద్ద శంకరంపేటలో నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని, లోడును మొండి కైతున్న లైన్లు, ట్రాన్స్ఫార్మర్లను సరిచేయాలని ప్రజలు, వ్యాపార వర్గాలు కోరుతున్నాయి.

# అమ్మ నామస్మరణతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న ఆలయం

### 20 ఏళ్లుగా కొనసాగుతున్న భవానీ దీక్షలు.. దసరాతో దీక్షల విరమణ

**సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 16 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజక వర్గంలోని నిజాంపేట్ మండలం బల్కం చల్క గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ విశ్వపాలిని జ్వాలాముఖి శ్రీ సేవాలాల్ మహా మందిరం భవానీ దీక్షలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఆలయ ధర్మకర్త మూడ్ లలితా కిషన్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా భవానీ దీక్షలు నిర్వహిస్తున్నారు. వందలాది మంది భక్తులు మాలధారణ చేసి 41 రోజుల పాటు నిష్ఠతో పూజలు చేస్తున్నారు. దసరా సందర్భంగా దీక్షల విరమణకు ఏర్పాట్లు చేస్తున్నారు.

**తుల్జాపూర్‌కు పాదయాత్ర...**

ప్రతి సంవత్సరం భవానీ మాలధారణ చేసిన భక్తులు మహారాష్ట్రలోని తుల్జాపూర్ భవానీ





అమ్మవారిని పాదయాత్రగా వెళ్లి దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. భక్తులు అమ్మవారి నామస్మరణ, భజనలతో దీక్షాకాలాన్ని భక్తిశ్రద్ధలతో కొనసాగిస్తున్నారు. ఈ ఏడాది ఆలయ ధర్మకర్త మూడ్ లలితా కిషన్ కూడా తొమ్మిది రోజులపాటు కాశీ క్షేత్రంలో దీక్షలు చేపట్టారు.

**దీక్షతో మానసిక ప్రశాంతత...**

అమ్మవారిని దర్శించుకునేందుకు ప్రతి సంవత్సరం భక్తుల సంఖ్య పెరుగుతోందని ఆలయ ధర్మకర్త తెలిపారు. భవానీ మాలధారణతో మనసుకు ప్రశాంతత లభిస్తుందని బల్కం చల్క తాండాకు చెందిన రూప్‌సింగ్ పేర్కొన్నారు.

41 రోజులపాటు అమ్మవారిని స్మరించుకోవడం వల్ల భక్తి పెరగడంతో పాటు చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు ప్రేరణ లభిస్తుందని భక్తుడు దేవి సింగ్ తెలిపారు. భక్తుల నమ్మకాలు, ఆధ్యాత్మిక సాధనతో ఆలయ ప్రాంగణం భక్తి వాతావరణంతో కళకళలాడుతోంది.





# హనుమాన్ ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ

### రూ.5 లక్షల విరాళం అందజేసిన బొబ్బల మోహన్ రెడ్డి

**కోహెడ, అక్టోబర్ 16 (జనంసాక్షి):** మండల పరిధిలోని రామచంద్రపూర్ గ్రామంలో శ్రీ హనుమాన్ దేవాలయ పునర్నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. గ్రామానికి చెందిన ప్రముఖ దాత బొబ్బల మోహన్ రెడ్డి గ్రామస్తుల సమక్షంలో శాస్త్రోక్తంగా పూజలు చేసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.

ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి బొబ్బల మోహన్ రెడ్డి రూ.5 లక్షల విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేశారు. ఆయన స్ఫూర్తితో పలువురు దాతలు కూడా విరాళాలు ప్రకటించారు. బొబ్బల కమలాకర్ రెడ్డి రూ.లక్ష, కేక్కర్ల వేణుగోపాల్ రూ.50 వేలు, కోహెడ సర్పంచ్ బందెల సుజాత–



బాలకిషన్ రూ.50 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోలుమల్ల రవీందర్, ఉపసర్పంచ్ శాతవేని మహేందర్, వార్డు సభ్యులు రాచూరి అనిల్, మంజులతో పాటు గ్రామ ప్రముఖులు, భక్తులు, యువకులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు





**రాయికోడ్, అక్టోబర్ 16 (జనంసాక్షి):** మండల కేంద్రమైన రాయికోడ్‌లోని ముమ్మదేవి ఆలయంతో పాటు జంబిగి, ఇటికెపల్లి, శంషుద్దీన్పూర్, సిరూర్ ఔరంగ నగర్, హస్నాబాద్, రాయిపల్లి తదితర గ్రామాలలో దేవి నవరాత్రి మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.

ఈ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆరవ రోజు అయిన శుక్రవారం మహాలక్ష్మీ దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉమాదేవి ఆలయంలో ప్రతిరోజు నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాదం నిర్వహిస్తున్నారు.

పలు అమ్మవారి మండపాల వద్ద ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు, భజన కీర్తనలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నిర్వాహకులు, భజన మండలి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న శంకరంపేటలో
# ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

- ప్రత్యేక పూజలు, హోమం, అన్నప్రసాద వితరణ



**చిన్న శంకరంపేట, అక్టోబర్ 16 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయ ప్రాంగణంలో దేవి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆరో రోజు అమ్మవారు సరస్వతీ మాత అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు అశోక్ గౌడ్, ఆకాష్ గౌడ్, అక్షయ్ గౌడ్, కుమ్మరి రాకేష్, భరత్ ఆధ్వర్యంలో హోమం నిర్వహించి అన్నప్రసాదం పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా చిన్న శంకరంపేట ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు అరుణ్ యాదవ్, గౌరవ అధ్యక్షుడు ప్రభాకర్, కోశాధికారి నరేష్ గౌడ్, కార్యదర్శి భూమయ్య, ప్రచార కార్యదర్శి లక్ష్మణ్‌లను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవాలతో గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

## పార్టీ జెండాలు పక్కన పెట్టి
# జాతి లక్ష్యం కోసం పనిచేద్దాం



**నంగునూరు, (జనంసాక్షి):** రజక జాతి సంక్షేమం, ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం నంగునూరు మండల రజక నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బండి మల్లేశం (సిద్దన్నపేట), గౌరవ అధ్యక్షులుగా గుండెల్లి మల్లయ్య, సుంకరి మహాదేవ్, ఉపాధ్యక్షులుగా వర్కోలు బాగయ్య, పావురాల సాయి చరణ్, అనరాజు చందు, ప్రధాన కార్యదర్శిగా పులిపాక సంపత్, కోశాధికారిగా కంచర్ల రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నర్మెట లక్ష్మణ్ ఎన్నుకోబడ్డారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్ ?నాడూతూ.. ప్రభుత్వాలు మారుతున్నా రజకుల జీవితాల్లో మార్పు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నవంబర్‌లో జరిగే సమితి 4వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దిటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**అమీన్పూర్, అక్టోబర్ 16 (జనంసాక్షి):** అమీన్పూర్ మండల పరిధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. శుక్రవారం బీరంగూడ గుట్టపై ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో అమ్మవారు సరస్వతి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. నరేంద్ర కాలనీలో ఉన్న విష్ణు ఆశ్రమం శ్రీ రాధాకృష్ణ ఆలయంలో ఏర్పాటు చేసిన మండపంలో సరస్వతీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. నిర్వాహకులు ఫ్యాట నరసింహారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి చక్రధర్ రెడ్డి రాజ వర్ధన్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బతుకమ్మ వేడుకలకు ముస్తాబవుతున్న కింది బజార్ చెరువు కట్ట

- 32 అడుగుల భారీ బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణ
- ఏర్పాట్లను పరిశీలించిన జగ్గారెడ్డి, తోపాజి అనంత్ కిషన్
- రేజింతల్‌లో నూతన బతుకమ్మ ఘాట్ ప్రారంభించిన నిర్మలా జగ్గారెడ్డి







**సంగారెడ్డి, అక్టోబర్ 16 (జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలకు సంగారెడ్డి పట్టణంలోని మహబూబ్ సాగర్ (కింది బజార్) చెరువు కట్ట ముస్తాబవుతోంది. పండుగను ఘనంగా నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్ గురువారం పరిశీలించారు. విద్యుద్దీపాలంకరణ, బారికేడ్లు, బతుకమ్మ ఘాట్ల అభివృద్ధి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.

**32 అడుగుల భారీ బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణ...**

ఈ ఏడాది వేడుకల్లో భాగంగా చెరువు కట్టపై 32 అడుగుల భారీ బతుకమ్మను ఏర్పాటు చేస్తున్నారు. దీని తయారీకి 16టన్నుల స్టీల్, అలంకరణకు ఎనిమిది టన్నుల పూలను వినియోగిస్తున్నారు. లేజర్ లైటింగ్, 32 అడుగుల స్క్రీన్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చెరువు కట్ట పొడవునా విద్యుద్దీపాలు ఏర్పాటు చేస్తున్నారు. ఐదు డీజే పాయింట్లు, బతుకమ్మ ఘాట్ల వద్ద ఐదు లైటింగ్ టవర్లతో పాటు మొత్తం 18 లైటింగ్ టవర్లను ఏర్పాటు చేస్తున్నారు. భద్రత కోసం చెరువు అంచుల వెంట బారికేడ్లు నిర్మిస్తున్నారు.

**నిమజ్జనానికి రెండు ఘాట్లు సిద్ధం...**

బతుకమ్మల నిమజ్జనం కోసం రెండు ఘాట్లను సిద్ధం చేస్తున్నారు. ఘాట్ల మెట్లకు రంగులు వేయడంతో పాటు అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నారు. వినాయక నిమజ్జనానికి సంబంధించిన అవశేషాలను తొలగించినట్లు మున్సిపల్ సిబ్బంది తెలిపారు. మహిళలు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పూర్తిచేయాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, కౌన్సిలర్ శ్రీకాంత్ గౌడ్, మహేష్ ముదిరాజ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

**రేజింతల్‌లో నూతన బతుకమ్మ ఘాట్ ప్రారంభం...**

సదాశివపేట మండలం రేజింతల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన బతుకమ్మ ఘాట్‌ను నిర్మలా జగ్గారెడ్డి గురువారం ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ మహిళలకు మెరుగైన సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో ఘాట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచులు గడీల ఆశిరెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, అనితా శ్రీనివాస్, సిద్ధన్న, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గజగట్లపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**చిన్న శంకరంపేట్, అక్టోబర్ 16 (జనంసాక్షి):** మండలంలోని గజగట్ల పల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు గ్రామ సర్పంచ్ బండారి నాగభూషణం, జిపిఓ ఎల్లం ఆధ్వర్యంలో పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బర్మల రాజు సెక్రటరీ సంతోష్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పసులచంద్రశేఖర్, సీనియర్ నాయకుడు ఏనుగుల మధుసూదన్‌రెడ్డి ప్రవీణ్, గిరుకల వెంకటయ్య, రెడ్డి ఆంజనేయులు, విలేకరి గిరుకల యాదగిరి, గ్రామ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళి ఆలయంలో వైభవంగా లక్ష కుంకుమార్చన



**తూప్రాన్, అక్టోబర్ 16 (జనంసాక్షి):** తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని మహంకాళి దేవాలయంలో శ్రీ దుర్గాభవాని సేవా సమితి ఆధ్వర్యంలో లక్ష కుంకుమార్చన, మహా అన్నప్రసాద కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. 28 ఏళ్లుగా కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన కుంకుమార్చనలో 500 మందికి పైగా మహిళలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహా అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో సేవాసమితి నిర్వాహకులు, భవానీ భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**టేక్మాల్, అక్టోబర్ (జనంసాక్షి):** టేక్మాల్ మండల పరిధిలోని ఎల్లుపేట గ్రామంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు, యువతులు బతుకమ్మల చుట్టూ చేరి ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ జానపద పాటలు ఆలపిస్తూ బతుకమ్మ ఆటలు ఆడారు. అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువులు, నీటి వనరుల్లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా మహిళలు ఒకరికొకరు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## కల్హేర్‌లో ఘనంగా అట్ల బతుకమ్మ వేడుకలు



**కల్హేర్, అక్టోబర్ 16 (జనంసాక్షి):** కల్హేర్ మండలంలోని వివిధ గ్రామాల్లో అట్ల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. తెలంగాణ ఆడపడుచుల పండుగలో భాగంగా మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ చీరలు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రధాన కూడళ్లు, ఆలయాల వద్ద బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ సందడి చేశారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు పాల్గొనడంతో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా వేడుకలు ఘనంగా కొనసాగాయి.

## సరస్వతీ దేవి రూపంలో అమ్మవారి దర్శనం



**పెద్దశంకరంపేట, అక్టోబర్ 16 (జనంసాక్షి):** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెద్దశంకరంపేట మాధవ్ నగర్ కాలనీలో శుక్రవారం దుర్గామాతకు మహిళలు సామూహిక హారతి ఇచ్చారు. పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. సరస్వతీ దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

## బొంతపల్లిలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



**గుమ్మడిదల, అక్టోబర్ 16 (జనంసాక్షి):** వీరన్నగూడెం (బొంతపల్లి) గ్రామంలోని శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆరో రోజు గురువారం భద్రకాళీ అమ్మవారు సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు ప్రత్యేక పూజలు, మంగళహారతులు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతిరోజూ వివిధ అలంకారాల్లో అమ్మవారికి పూజలు నిర్వహిస్తుండటంతో గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

## కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య



**పెద్దశంకరంపేట, అక్టోబర్ 16 (జనంసాక్షి):** పెద్దశంకరంపేట పట్టణ శివారులోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసిస్తున్న నీలకంటి దుర్గాప్రసాద్ (32) గురువారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపారు. ఇంట్లో తల్లి, కుటుంబ సభ్యులతో గొడవపడిన అనంతరం బెడ్‌రూమ్‌లో ఉరివేసుకున్నట్లు పేర్కొన్నారు. కుటుంబ సమస్యలు, మద్యపాన అలవాటుతో మనస్తాపానికి గురైనట్లు తెలిపారు. మృతుడి తల్లి హేమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా అట్ల బతుకమ్మ సంబరాలు...



**పెద్ద శంకరంపేట్, అక్టోబర్ 16 (జనంసాక్షి):** మండల కేంద్రమైన పెద్ద శంకరంపేటతో పాటు ఆయా గ్రామాల్లో శుక్రవారం అట్ల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు పలు రకాల పువ్వులతో అందంగా బతుకమ్మలను పేర్చి పలు ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఉంచి బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం పెద్ద శంకరంపేటలోని బతుకమ్మ కుంటలో తిరుమలాపూర్ చెరువులలో మహిళలు బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

## శ్రీదేవి శరన్నవరాత్రుల్లో భాగంగా సామూహిక సహస్ర కుంకుమార్చన





**నంగునూరు, అక్టోబర్ 16(జనంసాక్షి):** నంగునూరు మండలం తిమ్మాయపల్లి గ్రామంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. రాక్ స్టార్ యూత్ అసోసియేషన్, రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రోజు సరస్వతి దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు అజయ్ శర్మ ఆధ్వర్యంలో మహిళలు, ఆడపడుచుల సమక్షంలో అమ్మవారి సన్నిధిలో సామూహిక సహస్ర కుంకుమార్చన కార్యక్రమాన్ని శ్రద్ధా భక్తులతో వైభవంగా జరిపించారు. ఈ పూజా కార్యక్రమంలో

**పురోహితులు అజయ్ శర్మ మాట్లాడుతూ...**

"చదువుల తల్లి అయిన సరస్వతి దేవి అనుగ్రహంతో గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సకల ఐశ్వర్యాలతో విలసిల్లాలని అమ్మవారిని ప్రార్థించాం. భక్తులందరిపై శ్రీదేవి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తున్నాం," అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాక్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులు, రెడ్డి సంఘం నాయకులు, గ్రామ మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## బాధిత కుటుంబానికి అండగా సిద్ధన్నపేట గ్రామస్తులు



**నంగునూరు, అక్టోబర్ 16 (జనంసాక్షి):** కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి సిద్ధన్నపేట గ్రామస్తులు అండగా నిలిచారు. గ్రామానికి చెందిన గీత కార్మికుడు కాచగోని రాములు అనారోగ్యంతో మృతి చెందడంతో భార్య కళావతి, ముగ్గురు కూతుళ్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు విరాళాలు సేకరించి రూ.38,100 ఆర్థిక సాయాన్ని కళావతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కత్తుల నారాయణరెడ్డి, బెదురు తిరుపతి, అన్న రాజయ్య, సిరికొండ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులకు బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది

## ఎల్‌నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటలు సాగుచేయాలి



**పెద్దశంకరంపేట, అక్టోబర్ 16 (జనంసాక్షి):** ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని యాసంగిలో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ సూచించారు. జొన్నలు, మొక్కజొన్న, కుసుమ, పామాయిల్ వంటి పంటల సాగుతో పెట్టుబడులు తగ్గి ఆదాయం పెరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ విట్టల్, రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవు

- దసరా వేళ పోలీసుల కొరడా..
- ఇద్దరికి రూ.30 వేల జరిమానా
- బహిరంగంగా మద్యం సేవిస్తే కఠిన చర్యలు
- మునిపల్లి ఎస్సై అరవింద్...



**మునిపల్లి, అక్టోబర్ 16 (జనంసాక్షి):** మద్యం మత్తులో ప్రజలకు ఇబ్బందులు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మునిపల్లి ఎస్సై అరవింద్ హెచ్చరించారు. మునిపల్లి మండలం మల్లికార్జునపల్లి గ్రామానికి చెందిన పాండు (40), ప్రైవేటు ఉద్యోగి, మల్లికార్జున్ (34), రైతు.. పండుగ సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ప్రజలకు ఇబ్బందులు కలిగించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు వారిని న్యాయస్థానం ముందు హాజరుపరచగా, న్యాయమూర్తి లక్ష్మీకళ ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున, మొత్తం రూ.30 వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. దసరా పండుగ వేళ మద్యం సేవించి బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకరంగా ప్రవర్తించినా, గొడవలకు దిగినా, ప్రజలకు ఇబ్బందులు కలిగించినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. నేర తీవ్రతను బట్టి నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరుస్తామని తెలిపారు. ప్రజలందరూ దసరా పండుగను ప్రశాంతంగా, సంతోషంగా జరుపుకోవాలని, మద్యం మత్తులో ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దని విజ్ఞప్తి చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని కోరారు.

# కిరణ్ షాపు దొంగతనం చేసిన పాత నేరస్థుడి అరెస్ట్

**మాగనూర్, (జనంసాక్షి):** కిరాణం షాపు దొంగతనం కేసు ఛేదన పాత నేరస్థుడి అరెస్ట్, జ్యుడీషియల్ రిమాండ్. మాగనూరు శివారులోని నల్లగట్టు మారెమ్మ గుడి వద్ద గల హోటల్, కిరాణం షాపులో జరిగిన దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. సబ్ ఇన్స్పెక్టర్ పి. అశోక్ బాబు వారి ఆధ్వర్యంలో పోలీసులు నిందితుడిని బస్టాండ్ వద్ద అరెస్ట్ చేసి, కోర్టు అనుమతితో జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. వివరాల్లోకి వెళ్తాగ నిందితుడు నరసింహులు తమ్మిరెడ్డి నర్సిములు (44 సం), చందాపూర్ (మక్తల్). తేది 08.10.2026 రాత్రి షాపు తాళాలు పగలగొట్టి బంగారం మరియు వెండి ఆభరణాలను దొంగిలించాడు. రాయచూర్ పారిపోతుండగా పోలీసులు నిందితుడిని పట్టుకుని, అతని గుడెబల్లూర్ నివాసం నుండి చోరీకి గురైన బంగారు, వెండి ఆభరణాలను 10000 రూపాయలు రికవరీ చేశారు. నిందితుడిపై Cr.No. 176/2026 U/s 331(4), 305 దీచీూ కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపారు.



# ప్రమాదం జరిగిందని నమ్మించి రూ.60 వేల సైబర్ మోసం

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై పుట్ట మహేష్

**ఉప్పునుంతల, (జనంసాక్షి):** ప్రమాదం జరిగిందని నమ్మించి రూ.60 వేలు కాజేసిన ఘటన ఉప్పునుంతల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు గ్రామానికి చెందిన బాలుసు తిరుపతయ్యకు ఈ నెల 5న గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేసి, ఆయన కుమారుడు సాయి ప్రకాష్ హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడని, చికిత్సకు రూ.60 వేలు అవసరమని నమ్మించాడు. దీంతో తిరుపతయ్య కోరడంతో అదే గ్రామానికి చెందిన కుంభం కవిత ఆ వ్యక్తి సూచించిన నంబర్‌కు నగదు బదిలీ చేసింది. అనంతరం సాయి ప్రకాష్‌ను సంప్రదించగా ప్రమాదం జరగలేదని తెలియడంతో మోసం వెలుగులోకి వచ్చింది. బాధితురాలు 1930కు ఫిర్యాదు చేసి, ఈ నెల 16న పోలీసులను ఆశ్రయించింది. ఎస్సై పుట్ట మహేష్ మాట్లాడుతూ, ప్రమాదం పేరుతో డబ్బులు అడిగే ఫోన్ కాల్స్‌ను నమ్మవద్దని సూచించారు. నగదు పంపే ముందు సంబంధిత వ్యక్తికి నేరుగా ఫోన్ చేసి నిర్ధారించుకోవాలన్నారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు లేదా www.cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలని తెలిపారు.

# క్రీడలతో యువతకు ఉజ్వల భవిష్యత్తు

- గాధిర్యాల్‌లో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం
- 6వ.వార్డ్ సభ్యుడు ఆముదాల హన్మయ్య జ్ఞాపకార్థం పోటీలు
- క్రీడా మైదానంలో యువత జోరు..





**మహమ్మదాబాద్,అక్టోబర్ 16 (జనంసాక్షి):** యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతోపాటు, గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు వాలీబాల్ టోర్నమెంట్లు దోహదపడతాయని గాధిర్యాల్ సర్పంచ్ మాణిక్యమ్మ అన్నారు. మహమ్మదాబాద్ మండల పరిధిలోని గాధిర్యాల్ గ్రామంలో 6వ వార్డు సభ్యుడు ఆముదాల హన్మయ్య జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యుడు ఆముదాల ఆనంద్ ఆధ్వర్యంలో శుక్రవారం వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించారు.గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ, ఉపసర్పంచ్ హన్మంత్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు జి.చంద్రయ్య, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇరివెంటి వెంకటయ్య,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హస్నాబాద్ రమణారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు.అనంతరం క్రీడాకారులకు స్పోర్ట్స్ టీషర్టులను, అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాణిక్యమ్మ మాట్లాడుతూ.. విద్యతోపాటు క్రీడలకూ యువత సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతోపాటు క్రమశిక్షణ, ఐకమత్యం, పట్టుదలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత యువ క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కోట్ల రాములు, బుగ్గయ్య, ఇ.అంజిలయ్య,ఎస్.మల్లయ్య,అంజిలయ్య,శ్రీనివాసులు,వార్డుసభ్యులు,గ్రామస్తులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

- మహిళా పోలీసులతో కలిసి ఆడిపాడిన ఎస్పీ డి. సునీతారెడ్డి



**వనపర్తి, అక్టోబర్ 16(జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను వనపర్తి జిల్లా పోలీస్ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ డి. సునీతారెడ్డి ఈ వేడుకల్లో పాల్గొని మహిళా పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆడిపాడారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, గునుగు, తంగేడు తదితర పూలతో అలంకరించారు. గౌరమ్మను ప్రతిష్ఠించి, రంగవల్లుల నడుమ బతుకమ్మలను ఉంచి సంప్రదాయ పాటలు పాడుతూ మహిళా పోలీసులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. కోలాటాలు, ఆటపాటలు, పరస్పర ఆత్మీయ పలకరింపులతో పోలీస్ కార్యాలయ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బోనాలు, సమ్మక్క-సారలమ్మ జాతర, బతుకమ్మ వంటి పండుగలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడతాయని అన్నారు. ఇలాంటి వేడుకలు కుటుంబ సభ్యులు, సహచరుల మధ్య ఆత్మీయతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. వనపర్తి జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని, తమ వృత్తిని ప్రేమిస్తూ విధులను అంకితభావంతో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఏఆర్) వీరారెడ్డి, డీసీఆర్‌బీ డీఎస్పీ బాలాజీ, డీఎస్పీ గిరిబాబు, సీఐలు ఓడీ రమేష్, రత్నం, ఆర్ఐలు అప్పలనాయుడు, శ్రీనివాస కుమార్‌తో పాటు ఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, మహిళా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల పాదపూజతో సంస్కారానికి బీజం



**వెల్దండ, అక్టోబర్ 16 (జనంసాక్షి):** వెల్దండ కేజీబీవీలో పలు సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో 'మన వెల్దండ-పాదపూజ' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథి పాపిశెట్టి రామన్న విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులను గౌరవిస్తూ క్రమశిక్షణ, మంచి సంస్కారాలతో ఉన్నత లక్ష్యాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదమ్మ వెంకటయ్య, ఫౌండేషన్ ప్రతినిధులు, విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఉద్యమకారులు



**చేర్యాల, అక్టోబర్ 16 (జనంసాక్షి):** తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రత్యేక వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేయడంపై చేర్యాల మండల ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పాత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1969 తొలిదశ, మలిదశ ఉద్యమకారులు ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడి జైలు నిర్బంధాలు, అక్రమ కేసులను ఎదుర్కొన్నారని, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఉద్యమకారులను ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని కేకే కమిటీని ఏర్పాటు చేసి ఉద్యమకారుల సంక్షేమం, గుర్తింపు కోసం వెబ్‌సైట్‌ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, కేకే కమిటీకి ఉద్యమకారుల ఫోరం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్ష, కార్యదర్శులు అంబటి అంజయ్య గౌడ్, అందె అశోక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పుర్మ ఆగం రెడ్డి,కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య, చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోయిని శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు, డైరెక్టర్ పచ్చిమడ్ల వెంకటయ్య, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కాటం మల్లేశం, మొహమ్మద్ ఖాజ, పాల సాయిలు, అంబాల రాములు, తాటిపాముల పర్వరాములు తదితరులు పాల్గొన్నారు.

# పాలీహౌస్ సాగుతో రైతులకు మహర్దశ

- 60 మంది రైతులకు ఆధునిక సాగుపై అవగాహన



**గుండుమల్, అక్టోబర్ 16 (జనంసాక్షి):** రైతులను ఆధునిక వ్యవసాయ పద్ధతుల వైపు ప్రోత్సహించి, కూరగాయల సాగులో అధిక దిగుబడులు సాధించేలా అవగాహన కల్పించేందుకు వాసన్ సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం గుండుమల్ మండలంలోని ముదిరెడ్డిపల్లిలో రైతులతో సమావేశం నిర్వహించారు. పాలీహౌస్ సాగును ప్రోత్సహించేందుకు గుండుమల్ మండలంలోని ముదిరెడ్డిపల్లి, అప్పాయిపల్లి, కోస్గి మండలంలోని ముశ్రీఫా, చంద్రవంచ గ్రామాలను మైగ్రేషన్ పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నాలుగు గ్రామాలకు చెందిన 60 మంది రైతులను షాద్‌నగర్ సమీపంలోని రామేశ్వరం ప్రాంతానికి క్షేత్ర స్థాయి పర్యటనకు తీసుకెళ్తున్నట్లు నారాయణపేట జిల్లా ప్రాజెక్టు ఆఫీసర్ జ్యోత్స్న వెల్లడించారు. ఈ పర్యటన ద్వారా నాణ్యమైన విత్తనాల ఎంపిక, ఆధునిక కూరగాయల సాగు పద్ధతులు, పాలీహౌస్ ఏర్పాటు, నిర్వహణపై రైతులకు ప్రత్యక్ష అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. రైతులకు ఆధునిక సాగు పద్ధతులను పరిచయం చేయడంతో పాటు, పాలీహౌస్ సాగు ద్వారా మెరుగైన ఆదాయం పొందే అవకాశాలను వివరించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అలాగే రైతులకు రెండున్నర గుంటల స్థలంలో ఉచిత సబ్సిడీతో పాలీహౌస్ సాగుకు సంబంధించిన సహాయం అందించే అంశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు సీఆర్పీలు డబ్బు వెంకటయ్య, హన్మంతు, మల్లేష్ యాదవ్, చెక్క బుగ్గప్ప, రామప్ప, భీమప్ప, బుగ్గప్ప, పెంటప్ప, సాయిరెడ్డి, కుర్వ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ వైద్యాధికారి అవార్డు అందుకున్న షర్ఫోద్దిన్

**పెద్ద శంకరంపేట్, అక్టోబర్ 16 (జనంసాక్షి):** పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రమైన మెదక్ కలెక్టరేట్‌లో పోషణ మాసం కార్యక్రమంలో పెద్ద శంకరంపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి షర్ఫోద్దిన్ మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ చేతుల మీదుగా ఉత్తమ వైద్యాధికారి అవార్డు అందుకున్నారు.. శుక్రవారం మెదక్ కలెక్టరేట్ లో నిర్వహించిన పోషణ మాసం మన ఆరోగ్యం.. మన మన బాధ్యత.. కార్యక్రమంలో అందించిన సేవలకు పెద్ద శంకరంపేట మండలం విద్యాధికారి సరిపోద్దీన్ కు ఉత్తమ వైద్యాధికారి అవార్డు దక్కింది. జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్. జిల్లా అధికారులు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

## టేకూర్‌లో తొలిసారిగా శరన్నవరాత్రి ఉత్సవాలు



**న్యాల్‌కల్,అక్టోబర్ 16(జనంసాక్షి):** మండలంలోని టేకూర్ గ్రామంలో తొలిసారిగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. శ్రీ మల్లికార్జున ఆలయ ప్రాంగణంలో భవానీ మాత విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. శుక్రవారం వేద పండితుడు సంగయ్య స్వామి వేద మంత్రోచ్ఛరణలతో పూజలు నిర్వహించారు. ప్రతిరోజూ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, రాత్రి భజనలు, సంగీత, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల్లో సర్పంచ్ సంగీత, మాజీ సర్పంచ్ సంతోష్ పాటిల్, నాగేష్, సంగమేశ్వర్ పాల్గొన్నారు.

## రాజగోపాల్‌పేటలో ఘనంగా సద్దుల బతుకమ్మ



**నంగునూరు, అక్టోబర్ 16 (జనంసాక్షి):** రాజగోపాల్‌పేటలో ఏడో రోజున సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి, పాటలు పాడుతూ కోలాటాలు ఆడారు. అనంతరం చెరువులో నిమజ్జనం చేసి, సద్దులు పంచుకున్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించిన.. నిర్మలా జగ్గారెడ్డి



**సదాశివపేట, అక్టోబర్ 16(జనంసాక్షి):** మండలంలోని రేజింతల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు, బతుకమ్మ మెట్లను టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి అండగా నిలుస్తోందన్నారు. బతుకమ్మ పండుగను దృష్టిలో ఉంచుకుని ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ మెట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు, బ్లాక్ అధ్యక్షుడు సిద్దన్న, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ గడీల అశిరెడ్డి, ఉపసర్పంచ్ అశోక్, నాయకులు మధుకర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, బసవరాజ్, నవీన్, గోపాల్, గ్రామ పెద్దలు గడీల కిష్టారెడ్డి, రాఘవేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు బుచ్చయ్య, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర కార్యవర్గంలో కృష్ణ మండలానికి పెద్దపీట

**కృష్ణ, అక్టోబర్ 16 (జనంసాక్షి):** పీఆర్టీయూ టీఎస్, రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు అక్టోబర్ 15, 16 తేదీల్లో నల్లగొండలో నిర్వహించగా,ఈ సమావేశాల్లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ ఎన్నికల్లో నారాయణపేట జిల్లా,కృష్ణ మండలానికి చెందిన ఎనిమిది మంది ఉపాధ్యాయ నాయకులకు రాష్ట్ర స్థాయిలో కీలక పదవులు లభించాయి. నారాయణపేట జిల్లా శాఖ ఆమోదంతో కృష్ణ మండలం నుంచి ఏకగ్రీవంగా ఎంపికైన ఎనిమిది మంది ఉపాధ్యాయ నాయకులకు రాష్ట్ర కార్యవర్గంలో సముచిత స్థానం కల్పించడం పట్ల కృష్ణ మండల ఉపాధ్యాయ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా గణేశ్ సింగ్ ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా కిషోర్ కుమార్, రాష్ట్ర ఉపాధ్య క్షులుగా వీరపొక్కప్ప, రాష్ట్ర ఉపాధ్యక్షులుగానరేందర్, రాష్ట్ర కార్యదర్శిగా తిరుమల రావు, రాష్ట్ర కార్యదర్శిగా సూర్యకాంత్, రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శాలిని థెరిస్సా, రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కుషిత ఎన్నిక య్యారు.ఈ సందర్భంగా పీఆర్టీయూ టీఎస్ కృష్ణ మండల శాఖ అధ్యక్షులు దండు శేఖర్, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, గౌరవ అధ్యక్షులు ఎన్. శివరాజ్ నూతనంగా రాష్ట్ర స్థాయి పదవులకు ఏక గ్రీవంగా ఎన్నికైన నాయ కులందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.
కృష్ణ మండలానికి రాష్ట్ర కార్యవర్గంలో ఎనిమిది పదవులు లభించడం మండల ఉపాధ్యాయుల ఐక్యతకు, సంఘటనా బలానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. నూతన బాధ్యులు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, ఉపాధ్యాయ హక్కుల పరిరక్షణకు, విద్యారంగ అభివృద్ధికి అంకిత భావంతో కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అమ్మవారికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రత్యేక పూజలు





**సదాశివపేట, అక్టోబర్ 16(జనంసాక్షి):** దేవీ నవరాత్రుల సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సదాశివపేటలోని జై భవాని యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించగా, అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం అందించారు. నవ రాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీక అని, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, కౌన్సిలర్ వైశాలి నాగరాజు గౌడ్, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## బగలాముఖి అమ్మవారిని దర్శించుకున్న జాయింట్ కలెక్టర్



**శివ్వంపేట, అక్టోబర్ 16 (జనంసాక్షి):** మండల కేంద్రమైన శివ్వంపేటలో కొలువైన శ్రీ బగలాముఖి అమ్మవారిని శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ నగేష్ దర్శించుకొని భగలాముఖి శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్ చైర్మన్, ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ, ప్రధానార్చకులు కమలేష్ పండిట్ అమ్మవారి సన్నిధిలో వేదమంత్రోచ్ఛనులతో ప్రత్యేక పూజలు నిర్వహించి, అడిషనల్ కలెక్టర్‌కు అమ్మవారి చరిత్రను తెలియజేసి, అమ్మవారి శాలువతో ఘనంగా సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ వేద పండితులు వెంకటేశ్వర శర్మ తన అంకుటిత దీక్షతో అద్భుతమైన ఆలయాన్ని నిర్మించి ప్రజల్లో ఆధ్యాత్మిక భక్తి భావం పెంపొందించడం ఎంతో అభినందనీయమన్నారు. రానున్న కాలంలో శివంపేట మండలాన్ని సందర్శక ప్రాంతంగా విరజిల్లుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అమ్మవారి ఆశీస్సులతో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు పాడి పంటలతో సుఖంగా ఉండాలని అదనపు కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ భూదాత రమేష్ గుప్తా ఆలయ ట్రస్ట్ సభ్యులు పత్రాల శ్రీనివాస్ గౌడ్, అధికారులు మహేందర్, గంగాల రమేష్, సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్, ఆర్ఐ నిరంజన్, బాసంపల్లి పోచగౌడ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ దేవిగా శ్రీ బంగారు మైసమ్మ తల్లి



**జడ్చర్ల, అక్టోబర్ 16 (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట, ఐబీ బంగ్లా సమీపంలో ఉన్న 44వ జాతీయ రహదారి పక్కన వెలిసిన శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయంలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 6వ రోజైన శుక్రవారం అమ్మవారు శ్రీ సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, అష్టోత్తర శతనామావళి, ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు గోనెల నరేందర్ మహేశ్వరి, విజయ్ కుమార్ గౌతమీ ప్రియాంక, భక్తులు గిరమోని పవన్ కుమార్, మహేష్ - మాధురి తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిదేళ్లుగా దుర్గామాత విగ్రహ దాతగా సేవలు...

- యువతకు ఆదర్శంగా బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు మంగళపర్తి సందీప్ కుమార్





**కౌడిపల్లి, అక్టోబర్ 16 (జనంసాక్షి):** రాజకీయాలతో పాటు ప్రజాసేవ, ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ మంగళపర్తి సందీప్ కుమార్ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. కౌడిపల్లి బీఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షుడిగా, మండల మెడికల్ యూనియన్ అధ్యక్షుడిగా, పదో వార్డు సభ్యుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు.

**ఎనిమిదేళ్లుగా దుర్గామాత సేవలో..**

గత ఎనిమిదేళ్లుగా దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలకు విగ్రహ దాతగా సహకారం అందిస్తూ తన భక్తిని చాటుకుంటున్నారు. ప్రతి సంవత్సరం అమ్మవారి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు తన వంతు సహాయాన్ని అందిస్తున్నారు. అలాగే కౌడిపల్లి పదో వార్డులో వినాయక నవరాత్రి ఉత్సవాల కోసం సొంత నిధులతో శాశ్వత వినాయక మండపాన్ని ఏర్పాటు చేశారు. పండుగలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించే వేదికలుగా నిలవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.

**రాజకీయాలకు అతీతంగా ప్రజాసేవే లక్ష్యం...**

రాజకీయ బాధ్యతలను నిర్వహిస్తూనే స్థానిక ప్రజల సమస్యలపై స్పందిస్తూ సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్నారు. యువత సామాజిక సేవలోనూ చురుగ్గా పాల్గొనాలని ప్రోత్సహిస్తున్నారు. పదవులకంటే ప్రజలకు అందుబాటులో ఉండటం, వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే ముఖ్యమని తన సేవల ద్వారా చాటుతున్నారు.

**ప్రజాసేవే ప్రధాన ధ్యేయం...**

ఈ సందర్భంగా సందీప్ కుమార్ మాట్లాడుతూ ప్రజాసేవతో పాటు దైవ కార్యక్రమాల్లో పాల్గొనడం తనకు ఎంతో తృప్తినిస్తుందని తెలిపారు. పేరు ప్రతిష్ఠల కంటే ప్రజాసేవే ముఖ్యమని, దేవుడిచ్చిన శక్తి మేరకు ప్రజలకు సేవ చేయడంతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకరించడం తన ధ్యేయమని పేర్కొన్నారు. ఆయన సేవలు యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## కరెంటు కోతలపై కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఆగ్రహం



**కేటీదొడ్డి, అక్టోబర్ 16 (జనంసాక్షి):** గద్వాల నియోజకవర్గంలో విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు ధరూర్, గట్టు, మల్దకల్, కేటీదొడ్డి, గద్వాల మండలాల్లో మీడియా సమావేశాలు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతుల పక్షాన పెద్ద ఎత్తున పోరాడుతామని హెచ్చరించారు. నాయకులు సురేష్, రవి, నర్సింహులు, వీరన్న, జగదీష్ పాల్గొన్నారు.

## దప్పూర్‌లో తాగునీటి వృథా నివారణకు చర్యలు



న్యాల్‌కల్, అక్టోబర్ 16 (జనంసాక్షి): దప్పూర్ గ్రామంలో తాగునీటి వృథాను అరికట్టేందుకు ప్రతి ఇంటి కుళాయికి ఆన్-ఆఫ్ సదుపాయం ఏర్పాటు చేస్తున్నారు. అధికారుల ఆదేశాల మేరకు సర్పంచ్ జగదాంబ చౌరవత్, పంచాయతీ కార్యదర్శి జైసింగ్ రాథోడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్ పర్యవేక్షణలో పనులు చేపట్టారు. గ్రామంలో 510కి పైగా కుటుంబాలు ఉండగా, తొలిరోజు కొన్ని ఇళ్లలో ఏర్పాటు చేశారు. మరో రెండు మూడు రోజుల్లో అన్ని ఇళ్లలో పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## కోహెడ బాదుగుల చెరువు మరమ్మతుల పనుల పరిశీలించిన డిఆర్‌డిఓ జయదేవ్



కోహెడ, అక్టోబర్ 16 (జనంసాక్షి): బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ప్రజలకు ముఖ్యంగా మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మండల కేంద్రంలోని బాదుగుల చెరువు మరమ్మతుల పనులను క్షేత్రస్థాయిలో డీఆర్డీఓ జయదేవ్ స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బందెల సుజాత-బాలకిషన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మంద ధర్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకటస్వామి, వార్డు సభ్యులు గజ్జెల ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీనాథ్ మహర్షి, వంశీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నందిన్నెలో త్వరలో యూనియన్ బ్యాంక్ ఏర్పాటు..




కేటీదొడ్డి, అక్టోబర్ 16 (జనంసాక్షి): గ్రామ ప్రజలకు బ్యాంకింగ్ సేవలను చేరువ చేసేందుకు నందిన్నెలో త్వరలో యూనియన్ బ్యాంక్ ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం గ్రామంలో బ్యాంక్ ఏర్పాటుపై గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. గ్రామంలో బ్యాంక్ వస్తే నగదు లావాదేవీలు, ఇతర సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన కష్టాలు తప్పుతాయని సర్పంచ్, ఉపసర్పంచ్, నాయకులు మరియు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే బ్యాంక్ ప్రారంభమై ప్రజలకు అందుబాటులోకి రానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం శ్రీనివాస రావు, యూనియన్ బ్యాంక్ మేనేజర్ రాఘవేంద్ర, క్లర్క్ విజయ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్‌స్టేషన్లను తనిఖీ చేసిన ఎస్ఈ



ధరూర్, అక్టోబర్ 16 (జనంసాక్షి): ధరూర్ మండలంలోని దాగాదొడ్డి, ఉప్పేరు గ్రామాల విద్యుత్ సబ్‌స్టేషన్లను జిల్లా విద్యుత్ ఎస్ఈ కరీం, డీఈఈ రవిప్రసాద్ శుక్రవారం తనిఖీ చేశారు. అనంతరం సబ్‌స్టేషన్లలో ఆయుధపూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఏడీఈ, ఏఈ, లైన్ ఇన్‌స్పెక్టర్ వెంకటరాములు, లైన్‌మెన్లు, ఆపరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పూల పండుగతో పులకించిన సంగారెడ్డి కలెక్టరేట్

- ఉద్యోగుల కోలాహలం నడుమ బతుకమ్మ సంబురాలు
- బతకమ్మ ఆడిన టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, అదనపు కలెక్టర్ సంగీత





సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 16(జనంసాక్షి): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబురాలు సంగారెడ్డి కలెక్టరేట్‌లో శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం (టి.ఎన్.జి.ఓ.) ఆధ్వర్యంలో వివిధ శాఖల ఉద్యోగులు నిర్వహించిన ఈ వేడుకలతో కలెక్టరేట్ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, సంప్రదాయ ఆటపాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంగీత గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్నారు. టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి బతుకమ్మ సంబరాలు పాల్గొన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు, పూల ప్రాధాన్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ వలయంగా ఏర్పడి సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన బతుకమ్మ పాటలు వేడుకలకు మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చాయి. నిత్యం విధి నిర్వహణలో బిజీగా ఉండే ఉద్యోగులు ఒకచోట చేరి సామూహికంగా పండుగను జరుపుకోవడంతో కలెక్టరేట్‌లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. ఈ వేడుకల్లో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి లలిత కుమారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ లలితాదేవి, టి.జి.ఓ. జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వైద్యనాథ్, జిల్లా టి.ఎన్.జి.ఓ. అధ్యక్షుడు, మహిళా నాయకులు, సంఘం కార్యవర్గ సభ్యులు, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు, సిబ్బంది, సాంస్కృతిక సారథి కళాకారులు, కలెక్టరేట్ సమీప కాలనీల మహిళలు పాల్గొన్నారు.

## పాలపిట్టపై అటవీశాఖ అధికారుల అవగాహన



శివ్వంపేట, అక్టోబర్ 16(జనంసాక్షి):మండల కేంద్రమైన శివ్వంపేటతో పాటుగా పిల్లుట్ల, లింగోజీగూడ గ్రామాల్లో శుక్రవారం అటవీ శాఖ నర్సాపూర్ రేంజ్ అధికారి దివ్య ఆదేశాల మేరకు అటవీశాఖ అధికారులు పాలపిట్టల ప్రాముఖ్యత, సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పాలపిట్టను పట్టడం, అమ్మడం, అలాగే దానిని కలిగి ఉండడం, బంధించడం ఎవరైనా చేస్తే చట్టరీత్యా నేరమన్నారు. అటవీ చట్ట ప్రకారం సంబంధిత వ్యక్తులపై వన్యప్రాణి సంరక్షణ చట్టం - 1972 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అటవీ సెక్షన్ అధికారి శ్రీధర్ కుమార్ వివరించారు. ఈ కార్య క్రమంలో శివంపేట, పిల్లుట్ల, లింగోజీగూడ గ్రామాల సర్పంచులు వెంకటేశ్వర్, బుగ్గ మురళి, అటవీ సెక్షన్ అధికారి శ్రీధర్ కుమార్, బీట్ అధికారులు హరిత, కుమార్, రమ్య, శిరీష, బేస్ క్యాంప్ సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజలు ఉన్నారు.

## నిరుపేదల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



మిడ్జిల్, అక్టోబర్ 16 (జనంసాక్షి): పేద ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఈదులబాయి తాండ. గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా, నియోజకవర్గంలోని పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ఎమ్మెల్యే నిరంతరం శ్రమిస్తున్నారు. లబ్ధిదారుల గృహప్రవేశ వేడుకల్లో స్వయంగా పాల్గొంటూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నారు. గుడిసెలు, తాత్కాలిక నివాసాల్లో ఉండే పేద కుటుంబాలకు శాశ్వత, ఇంటిని నిర్మించడమే లక్ష్యమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గౌస్, సర్పంచ్ ధర్మనాయక్, మాజీ సర్పంచ్ భాస్కర్ నాను నాయక్, బజా నాయక్ రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రైతులు అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం..

- తెరాస నేత దండే అపర్ణ
- భరోసా.. క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన



నర్సాపూర్, అక్టోబరు 16 (జనంసాక్షి): రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలంగాణ రక్షణ సేన (తెరాస) నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దండే అపర్ణ భరోసా ఇచ్చారు. ప్రకృతి వైపరీత్యాలు, ఇతర కారణాలతో పంటలకు నష్టం వాటిల్లినా రైతులు అధైర్యపడవద్దని, ధైర్యంగా ఉండాలని సూచించారు. నర్సాపూర్ మండల పరిధిలోని నాగులపల్లి, జక్కపల్లి, మూసాపేట్, చిప్పల్తుర్తి గ్రామాల్లో శుక్రవారం ఆమె పర్యటించారు. ఆయా గ్రామాల్లోని సాగు భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పొలాల్లోకి వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడి పంటల పరిస్థితిని, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దండే అపర్ణ మాట్లాడుతూ.. రైతుల కష్టాలు తనకు తెలుసని, అన్నదాతలకు అన్ని వేళలా అండగా ఉంటామని పేర్కొన్నారు. రైతులకు న్యాయం జరిగేలా వారి సమస్యలను తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. తద్వారా ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ధైర్యంగా ఉండాలని ఆమె కోరారు.

## కరెంటు కోతలు.. సాగునీటి కొరత

కేఎల్ఐ కాలువల ద్వారా సాగునీరు అందించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ వారి పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి,వెల్దండ మండలాల బీఆర్ఎస్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,సర్పంచులు,ఉపసర్పంచులు,వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## భర్త హత్యకు భార్య కుట్ర.. ప్రియుడితో సహా ముగ్గురు అరెస్ట్!



వనపర్తి అక్టోబర్ 16 (జనంసాక్షి): భర్తను హత్య చేసేందుకు కుట్ర పన్నిన భార్యతో పాటు ఆమె ప్రియుడు, అతని స్నేహితుడిని వనపర్తి పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. షాహేదా తన ప్రియుడు షాకీర్, అతని స్నేహితుడు మహేశ్వర్ లాల్‌తో కలిసి తన భర్త షబ్బీర్‌ను హత్య చేసేందుకు పథకం రచించింది. ఈ క్రమంలో షాకీర్, మహేశ్వర్ లాల్ హైదరాబాద్ నుంచి వనపర్తికి వచ్చారు. మహేశ్వర్ లాల్ పల్సర్ బైక్‌పై ఇంటి బయట వేచి ఉండగా, షాకీర్ ఇంట్లోకి ప్రవేశించి తన వెంట తెచ్చుకున్న హిట్టుతో షబ్బీర్ ముఖంపై దాడి చేశాడు. అనంతరం బెల్టుతో గొంతు బిగించి హత్య చేసేందుకు ప్రయత్నించగా, షాహేదా తన భర్త చేతులను పట్టుకున్నట్లు సమాచారం. ఈ సమయంలో షబ్బీర్ గట్టిగా కేకలు వేయడంతో బయట ఉన్న అతని అన్న ఇంటి తలుపు కొట్టాడు. దీంతో షబ్బీర్ నిందితులను తోసివేసి తలుపు గడియ తీసుకుని బయటకు వచ్చాడు. ఈ క్రమంలో షాకీర్ అక్కడి నుంచి పారిపోయాడు. వెంటనే షబ్బీర్ తండ్రి పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాడు. కంట్రోల్ రూమ్ నుంచి అందిన సమాచారంతో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న వనపర్తి పోలీసులు స్పందించి నిందితులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బాధితుడు షబ్బీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. విచారణ అనంతరం వారిని న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు వనపర్తి పట్టణ ఎస్సై హరిప్రసాద్ తెలిపారు.

# ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలపై సీఎంకు వినతి

## ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి



**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 16 (జనం సాక్షి):** జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్ రెడ్డి హామీ ఇచ్చారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి, వైద్యారోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వ స్థాయిలో పరిష్కారానికి కృషిచేస్తానని పేర్కొన్నారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాలుగో రోజుకు చేరుకుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం 8 గంటలకు నాగర్‌కర్నూల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జేఏసీ ప్రతినిధులు ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డిని కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, సమాన పనికి సమాన వేతనం తదితర ప్రధాన డిమాండ్లను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, ప్రజారోగ్య సేవల్లో కీలక పాత్ర పోషిస్తున్న ఎన్‌హెచ్‌ఎం సిబ్బందికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల సమస్యలపై ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు జేఏసీ ప్రతినిధులు తెలిపారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు ప్రజలకు వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలను గుర్తించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నట్లు వెల్లడించారు. ఉద్యోగుల ప్రధాన డిమాండ్లను ముఖ్యమంత్రి, వైద్యారోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతోపాటు సంబంధిత ప్రభుత్వ పెద్దలతో చర్చించి సమస్యల పరిష్కారానికి తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.
ఎమ్మెల్యే ఇచ్చిన హామీ పట్ల ఎన్‌హెచ్‌ఎం జేఏసీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరుతూ, సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఐక్యంగా, శాంతియుతంగా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం జేఏసీ ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# హేమాజీపూర్‌లో కాంగ్రెస్‌లో చేరిన 10 మంది



**బాలానగర్, అక్టోబర్ 16 (జనంసాక్షి):** బాలానగర్ మండలం హేమాజీపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు 10 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజాపూర్ మండలం రంగారెడ్డిగూడలోని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ హేమాజీపూర్ గ్రామంలో కాంగ్రెస్‌ను బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు మద్దతుగా నిలుస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ నాయక్, జిల్లా ఉపసర్పంచుల సంఘం అధ్యక్షుడు కాగుల ప్రవీణ్ యాదవ్, బాలానగర్ సర్పంచ్ గుమ్మల వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు రఫీక్, మోహన్ నాయక్, కోట్ల మురళి, కొంగళ్ల శ్రీను, ఆనంద్ ప్రసాద్, శివానంద్, సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదు



**మల్దకల్, అక్టోబర్ 16 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలతో రైతులు విద్యుత్ సమస్యలు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నేతలు డి.శేఖర్ నాయుడు, నాగర్ దొడ్డి సత్యన్న, తిరుమల్ వీరేష్ గౌడ్ విమర్శించారు. శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఉపముఖ్యమంత్రి ప్రారంభించిన కుర్తిరావులచెరువు సబ్‌స్టేషన్‌కు ఆపరేటర్ లేకపోవడంతో రైతులకు పూర్తిస్థాయిలో విద్యుత్ అందడం లేదన్నారు. కరెంట్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని, మోటార్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ పాలనలో 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించామని పేర్కొన్నారు. వెంటనే సబ్‌స్టేషన్‌కు ఆపరేటర్‌ను నియమించి, విద్యుత్ సరఫరాను మెరుగుపరచాలని, లేకపోతే రైతుల తరపున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో ఉపసర్పంచ్ జార్జి, అగ్గి నడిపెన్న పాల్గొన్నారు.

### మృతురాలి కుటుంబానికి

# సర్పంచ్ రూ.5 వేల ఆర్థిక సాయం



**బాలానగర్, అక్టోబర్ 16 (జనం సాక్షి):** బాలానగర్ మండలం అప్పాజీపల్లి సర్పంచ్ కేతావత్ వెంకటేష్ మానవత్వం చాటుకున్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని సక్రీతండాకు చెందిన విస్లావత్ సక్రి అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె కుటుంబాన్ని పరామర్శించి రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు.
ఎన్నికల సమయంలో ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ఉంటానని ఇచ్చిన హామీ మేరకు సహాయం చేసినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామంలో అవసరమైన వారికి తనవంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ఆపద సమయంలో స్పందించి ఆర్థిక సాయం అందించిన సర్పంచ్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజు, వార్డు సభ్యులు రాము, లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ బాలు నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

### అనారోగ్యంతో వివేకానంద

# పాఠశాల కరస్పాండెంట్ మృతి



**రాయికోడు, అక్టోబర్ 16 (జనం సాక్షి):** మండల పరిధిలోని నాగ్వార్, జంబికి చౌరస్తాలోగల శ్రీ వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ పట్లోళ్ల విఠల్ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనను కడసారి చూసేందుకు పాఠశాల సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు అభిమానులు వేల సంఖ్యలో హాజరయ్యారు. విట్టల్ సార్ అమర్ హై అంటూ నినాదాలు చేస్తూ వీడ్కోలు పలికారు. జంబిగి గ్రామంలో అంతిక్రియలు నిర్వహించారు.

# శ్రీ ధనలక్ష్మి దేవిగా వాసవి మాత



**మల్దకల్, అక్టోబర్ 16(జనంసాక్షి):** మండల కేంద్రంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దసరా నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకుని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారిని రోజుకో అలంకారంలో పూజలు నిర్వహిస్తూ భక్తిని చాటుకున్నారు. నవరాత్రి ఉత్సవాలలో 6వ రోజు శుక్రవారం సుదర్శన్ హోమం, లక్ష్మీ యాగంను చైతన్య నిర్వహించగా రవి ఆచారి, ప్రద్యుమ్నలు అమ్మవారి అలంకార సేవ కార్యక్రమాలను నిర్వహించారు. వాసవి మాతను శ్రీ లలితాదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజలు నిర్వహించిన పూజా దాతలు ఇల్లూరి గంగాధర్ అండ్ సన్స్ కుర్తి రావులచెరువు, గుబ్బ వెంకటేష్ అండ్ సన్, ఇల్లూరినరేష్,నరహరి సూరిబాబు అండ్ సన్, మానసాని వెంకటేష్ అండ్ సన్ గట్టు,పల్లా ఈశ్వరయ్య అండ్ సన్, నిర్వహించగా వారికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు మహిళా భక్తులు పాల్గొన్నారు.

### శ్రీ తిమ్మప్ప స్వామిని

# దర్శించుకున్న దేవాదాయ ఆర్ జె సి



**మల్దకల్, అక్టోబర్ 16 (జనంసాక్షి):** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శుక్రవారం దేవాదాయశాఖ ఆర్ జె సి రామకృష్ణరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రం చిత్రపటాన్ని బహుకరించారు. అదేవిధంగా మద్దిమడుగు దేవాలయం ఈవో రంగారావు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జమ్ములమ్మ ఈఓ పురందర్ తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

## అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

- చిట్టెం రామ్మోహన్ రెడ్డి



**కృష్ణ, అక్టోబర్ 16 (జనంసాక్షి):** మండలం బ్రిడ్జి వంతెన, సమీపంలో 20 ఏళ్ల క్రితం వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణ మండలం తెలంగాణ, కర్ణాటక సరిహద్దుల్లో కృష్ణ బ్రిడ్జి సమీపంలో వెలసిన కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు, దాదాపు 20 సంవత్సరాలు నుండి భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, గురుజాల్ శివరాజ్ పాటిల్ దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష, నాయకులు, భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు, అనంతరం అన్న ప్రసాదం స్వీకరించారు..

# ప్రపంచ ఆహార దినోత్సవం కాదు.. ఆకలి దినం




**మల్దకల్, అక్టోబర్ 16 (జనంసాక్షి):** ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా 86 కోట్ల మంది ఆకలితో అలమటిస్తున్నారని, దేశంలో కోట్లాది మంది నిరుపేదలు అర్ధాకలితో జీవిస్తున్నారని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ప్రతినిధులు పేర్కొన్నారు. అక్టోబర్ 1 నుంచి 16 వరకు మల్దకల్, పాలవాయి, నేతవానిపల్లి తదితర గ్రామాల్లో చైతన్య కార్యక్రమాలు నిర్వహించి, తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లా మహిళా కార్యదర్శి టి.పద్మ, కార్యకర్తలు ప్రసన్నకుమార్, విజయ్ రాజు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక టిప్పర్లు పట్టివేత

**మాగనూర్, (జనంసాక్షి):** అక్రమ ఇసుక రవాణాపై మాగనూరు పోలీసుల దాడి మూడు టిప్పర్లు సీజ్, SHO వారి ఆదేశాల మేరకు మాగనూరు పోలీసులు ఈరోజు వడ్వాట్ గ్రామం వద్ద జరిపిన తనిఖీల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు టిప్పర్ లారీలను సీజ్ చేసి, .
డయల్ 112 మరియు బ్లూకోల్ట్స్ సిబ్బంది PC 686 బి. శివకుమార్, ఏజ 999 నరసింహలు మధ్యాహ్నం 3:00 నుండి సాయంత్రం 4:30 గంటల మధ్య అడవి సత్నారం వాగు నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను దొంగతనంగా తరలిస్తున్న ఈ క్రింది వాహనాలను పట్టుకున్నారు:
TG 38 T 2296: డ్రైవర్ కె. కార్తిక్, ఓనర్ శీను (కేసు నం. 181/2026)
TS 38 T 0360: డ్రైవర్ బాల్‌రాజు, ఓనర్ వీ. రాజు (కేసు నం. 182/2026) TG 38 ు 3212: డ్రైవర్ రమేష్, ఓనర్ వాకిటి సతీష్



(కేసు నం. 183/2026)
నిందితులపై సెక్షన్ 303(2) BNS మరియు 21(1) MMDAR చట్టం కింద కేసులు నమోదు చేసి, HC 1871 డి. అర్జున్ దర్యాప్తు చేపట్టారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరించారు.

## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న న్యాయమూర్తి



**మల్లకల్, అక్టోబర్ 16 (జనంసాక్షి):** ఆదిశిల క్షేత్రం మల్లకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శుక్రవారం గద్వాల డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి శ్రీమతి జి.నిష్మా పాత్రుడు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. న్యాయమూర్తికి దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి ఆహ్వానించారు.అనంతరం దేవాలయంలో అర్చనలు నిర్వహించి స్వామివారి శేషవస్త్రం చిత్రపటాన్ని బహుకరించారు. తొలిసారిగా దేవాలయాన్ని సందర్శించిన న్యాయ మూర్తికి ఆలయ చైర్మన్ దేవాలయ చరిత్ర వివరించారు.అదేవిధంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీస్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మూలా నక్షత్ర దీపోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో రుక్మధరావు రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**రాజాపూర్, అక్టోబర్ 16 (జనంసాక్షి):** మండలంలోని నర్సింగ్ తాండా గ్రామపంచాయతీ పరిధిలోని దేవుల తండాలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, శ్రీనివాస్ నాయక్, విక్రమ్ రెడ్డి, రమేష్,రమణ, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉమిత్యాల సబ్‌స్టేషన్ సందర్శించిన విద్యుత్ శాఖ ఎస్సీ



**కేటీదొడ్డి, అక్టోబర్ 16 (జనంసాక్షి):** రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తామని జిల్లా విద్యుత్ శాఖ ఎస్సీ అబ్దుల్ కరీం పేర్కొన్నారు. మండలంలోని ఉమిత్యాల సబ్ స్టేషన్‌ను శుక్రవారం సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ స్టేషన్ పరిధిలోని కరెంట్ కోతల వల్ల మోటార్లు కాలిపోయి పంటలు ఎండుతున్నాయని, ఇతర సబ్ స్టేషన్లలో లేని కోతలు ఇక్కడే ఎందుకని రైతులు అధికారుల దృష్టికి తీసుకొచ్చి తమ ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎస్సీ అబ్దుల్ కరీం మాట్లాడుతూ వ్యవసాయానికి ఎలాంటి అంతరాయం లేకుండా ఇకపై రైతులకు విద్యుత్తు 12 గంటల పాటు నిరంతర విద్యుత్ సరఫరా చేస్తామని అధికారులు రైతులకు హామీ ఇచ్చారు. వారి వెంట ఏఈ అనిల్ కుమార్, తదితరులు ఉన్నారు.

## క్రీడాస్ఫూర్తితో యువతకు ఉజ్వల భవిష్యత్తు





**మహమ్మదాబాద్, అక్టోబర్ 16 (జనంసాక్షి):** యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు డా.వెన్న ఈశ్వరప్ప పిలుపునిచ్చారు. వెంకటరెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ కుమ్మరి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. క్రీడలు క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ నిరంతర సాధనతో ముందుకు సాగాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువు, ఆటలకు సమాన ప్రాధాన్యమివ్వాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మూస నర్సింలు, నాయకులు, యువత పాల్గొన్నారు.

## సరస్వతీ దేవి అవతారములో దుర్గామాత



**రాజాపూర్, అక్టోబర్ 16 (జనంసాక్షి):** మండల పరిధిలోని రంగారెడ్డి గూడ గ్రామంలో శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజున సరస్వతీ దేవి అవతారములో దుర్గామాత దర్శనం ఇచ్చింది. ఈ శరన్నవరాత్రి ఉత్సవాలు మహిళల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ శరన్నవరాత్రి ఉత్సవాల్లో నిత్యం మహిళలు, చిన్నారులు చేసే కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరిస్తాయి.

### బతుకమ్మ కానుకగా నాలుగో తరగతి

## ఉద్యోగులకు పండుగ కానుకలు అందజేసిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా





**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 15 (జనంసాక్షి):** బతుకమ్మ పండుగను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తన సొంత నిధులతో కలెక్టరేట్‌లో పనిచేస్తున్న నాలుగో తరగతి ఉద్యోగులను ఆత్మీయ కుటుంబ సభ్యులుగా భావిస్తూ పండుగ కానుకలు అందజేశారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో నాల్గవ తరగతి ఉద్యోగులకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉద్యోగులతో ఆత్మీయంగా మమేకమై బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో పండుగలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉద్యోగుల పట్ల తనకున్న ఆప్యాయతను చాటుతూ, పండుగ వేళ తన సొంత నిధులతో కానుకలు అందజేయడం పట్ల ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, పరిపాలన అధికారి సువర్ణ రాజు, నాలుగో తరగతి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.





## ఎండుతున్న రైతు ఆశలు.. చోద్యం చూస్తున్న సర్కారు!

- పంట నష్టంపై స్పందించాలి.. రైతులకు పరిహారం ఇవ్వాలి
- ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్



**కల్వకుర్తి,సెప్టెంబర్ 16(జనంసాక్షి):** పెట్టుబడులు పెట్టి సాగు చేసిన వరి పంటలు కళ్ల ముందే ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. పంట నష్టపోతున్న రైతులను ఆదుకోవాలని, బాధితులకు తగిన నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కల్వకుర్తి పట్టణ సమీపంలోని వ్యవసాయ పొలాల్లో ఎండిపోతున్న వరి పంటలను మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంతో కలిసి శుక్రవారం పరిశీలించారు.రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎంతో కష్టపడి, అప్పులు చేసి పెట్టుబడులు పెట్టిన రైతులకు పంటలు ఎండిపోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తోందన్నారు. అన్నదాతల కష్టాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు, ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.పంట నష్టాన్ని అంచనా వేసి బాధిత రైతులను గుర్తించాలని,వారికి తగిన పరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై నిర్లక్ష్యం వీడి, అన్నదాతలకు అండగా నిలవాలని సూచించారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ నిలుస్తుందని, వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కల్వకుర్తి మండల అధ్యక్షుడు సింగం విజయ్‌గౌడ్, వెల్దండ మండల అధ్యక్షుడు పుట్ట రామిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, మాజీ ఎంపీపీ అనిల్,మాజీ ఎంపీటీసీ నాగులు నాయక్, సూర్య ప్రకాశ్‌రావు, పలువురుమాజీ కౌన్సిలర్లు,సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు,బీఆర్ఎస్ నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి.. నిరంజన్ రెడ్డి మంత్రి కావాలి!



**వనపర్తి రూరల్, అక్టోబర్ 16 (జనంసాక్షి):** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మళ్లీ మంత్రి కావాలని ఆకాంక్షిస్తూ వనపర్తి 23వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకుడు విజయ్ సాగర్ (విజ్జు స్మార్ట్) తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మోకాళ్లపై తిరుమల మెట్లు ఎక్కి తన అభిమానాన్ని చాటుకున్నారు.



విజయ్ సాగర్ మాట్లాడుతూ, నిరంజన్ రెడ్డి హయాంలో వనపర్తి నియోజకవర్గం అనేక రంగాల్లో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం మళ్లీ ప్రగతి పథంలో పయనించాలంటే కేసీఆర్ నాయకత్వం అవసరమని, వనపర్తి మరింత అభివృద్ధి చెందాలంటే నిరంజన్ రెడ్డి మళ్లీ మంత్రిగా బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల కోసం చేస్తున్న సేవలకు దైవబలం తోడవ్వాలని శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆయన భక్తి, పార్టీపై అభిమానాన్ని పలువురు అభినందించారు.

## శిలాపూర్‌లో తాగునీటి ట్యాంకుల పరిశుభ్రత...



**కల్వకుర్తి,అక్టోబరు 16,(జనంసాక్షి):** ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛ జలధార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని శిలాపూర్ ఆరో వార్డులో తాగునీటి నిల్వ ట్యాంకులను పరిశుభ్రం చేశారు. ఫౌండేషన్ అధ్యక్షుడు సంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సహకారంతో మూడో విడత కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రత్యేక యంత్రాల సహాయంతో ట్యాంకుల్లో పేరుకుపోయిన మురికి, వ్యర్థాలను తొలగించి శుభ్రం చేశారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణ,తాగునీటి నాణ్యత మెరుగుదల లక్ష్యంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని దశలవారీగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరో వార్డు కౌన్సిలర్ పుట్ట రేణుక రాజశేఖర్, ఫౌండేషన్ సభ్యులు శ్రీనునాయక్, శ్రీకాంత్ యాదవ్, గ్రామ పెద్దలు లక్ష్మయ్య, యాదగిరి, శివ తదితరులు పాల్గొన్నారు.

### సైనికుల్లా పనిచేసి
# గజ్వేల్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి



మెదక్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలకు పార్టీ గుర్తింపు ఇస్తోందని, గజ్వేల్‌లో పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్‌కు బలమైన క్యాడర్ ఉందని, ఐక్యంగా పనిచేస్తే విజయం సాధించవచ్చని అన్నారు. రాష్ట్ర నాయకుడు చిట్కుల మైపాల్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.



నూతన పీఏసీఎస్ చైర్మన్ ఉమన్న గారి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతను సమర్థంగా నిర్వర్తించి రైతులకు మేలు చేస్తానని హామీ ఇచ్చారు. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ ప్రజాసేవలో ముందుంటానని తెలిపారు. గజ్వేల్‌లో కాంగ్రెస్‌ను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని, అన్ని వర్గాలను కలుపుకొని పనిచేస్తానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తూప్రాన్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు గరిగె నర్సింగరావు, నాయకులు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎరుకల నర్సింహ, డైరెక్టర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్‌లో వైభవంగా తెలంగాణ జాగృతి బతుకమ్మ సంబరాలు





**మెదక్ టౌన్, అక్టోబర్ 16 (జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మెదక్ పట్టణంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో సంబరాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు రంగు రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలతో పాల్గొని సంప్రదాయ ఆటపాటలతో సందడి చేశారు.

ఈ కార్యక్రమానికి తెలంగాణ జాగృతి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రజిత, ఉమ్మడి మెదక్ జిల్లా మహిళా కన్వీనర్ రాజేశ్వరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆటపాటల్లో పాల్గొని ఉత్సాహాన్ని నింపారు. అనంతరం ఉత్తమంగా అలంకరించిన బతుకమ్మలను ఎంపికచేసి ఐదుగురు మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. భావితరాలకు తెలంగాణ ఆచారాలను అందించడంలో ఇలాంటి వేడుకలు కీలకమన్నారు.

కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి బట్టి అజయ్, ఇప్ప రమేష్, ఎండీ జునైద్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. మహిళల ఉత్సాహంతో వేడుకలు పండుగ శోభను సంతరించుకున్నాయి.

# సెలవుల్లో ఇళ్ల భద్రతపై అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ డాక్టర్ వినీత్

- **ఖాళీ ఇళ్లలో చోరీలు జరగకుండా ప్రత్యేక పోలీస్ గస్తీ**



**నారాయణపేట జిల్లా బ్యూరో, అక్టోబర్ 16 (జనంసాక్షి):** దసరా పండుగ సెలవుల నేపథ్యంలో ప్రజలు తమ స్వగ్రామాలకు, బంధువుల ఇళ్లకు వెళ్లే సమయంలో ఖాళీగా ఉండే ఇళ్లలో దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, జరభద్రంగా ఉండాలని నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ జిల్లా వ్యాప్తంగా పోలీస్ గస్తీని ముమ్మరం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దసరా పండుగను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లే ముందు తలుపులు, కిటికీలకు పటిష్టమైన తాళాలు వేయాలని, వెనుక తలుపులు, బాల్కనీలను కూడా తనిఖీ చేసుకోవా లని సూచించారు. బంగారు ఆభరణాలు, నగదు, ఇతర విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచు కోవాలని కోరారు. ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లే విషయాన్ని నమ్మకమైన పొరుగు వారికి తెలియజేయడంతో పాటు, ఎక్కువ రోజుల పాటు ఇంట్లో ఎవరూ ఉండని సందర్భంలో స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమా చారం అందించాలని సూచించారు.

ఇంటి వద్ద ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలు, భద్రతా అలారం వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో ముందుగానే తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ప్రయాణ వివరాలు, ఇంట్లో ఎవరూ లేని విషయాన్ని సామాజిక మాధ్యమాల్లో బహిరంగంగా వెల్లడించవద్దని సూచించారు. ఇంటి తాళాలను బయట కనిపించే ప్రదేశాల్లో ఉంచకూడదని స్పష్టం చేశారు. ఇంటి నుంచి బయలుదేరే ముందు అవసరం లేని విద్యుత్ పరికరాల ను ఆఫ్ చేయాలని, గ్యాస్ సిలిండర్ రెగ్యులేటర్‌ను మూసివేయాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు, కార్లను సురక్షితమైన ప్రదేశాల్లో పార్క్ చేసి, హ్యాండిల్ లాక్‌తో పాటు ఇతర భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. దసరా సెలవుల సమయంలో ఇళ్లలో చోరీలు, ద్విచక్ర వాహనాల దొంగతనాలు, చైన్ స్నాచింగ్ వంటి నేరాలను అరికట్టేం దుకు పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉంటుందని ఎస్పీ తెలిపారు. పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల కదలికలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ సహాయం కోసం డయల్ 112కు లేదా 24 గంటలు అందుబాటులో ఉండే పోలీస్ కంట్రోల్ రూమ్ 8712670399 ఫోన్ చేయాలని సూచించారు. దసరా పండుగ సెలవులను ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవడానికి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ నేరాల నివారణలో పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం...



ఆదర్శ్‌నగర్ కాలనీ అభివృద్ధికి త్వరలో రూ.2 కోట్లతో పనులు చేపడతామని ప్రకటించారు. అవసరాన్ని బట్టి అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల వంటి సదుపాయాలు కల్పిస్తామన్నారు. నగరంలో పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి రూ.603 కోట్లతో భూగర్భ మురుగునీటి వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

మహబూబ్‌నగర్ డిగ్రీ కళాశాల అభివృద్ధికి రూ.70 కోట్లు మంజూరయ్యాయని, ఎంవీఎస్ కళాశాలను ఆధునిక విద్యాసంస్థగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఐటీఐల్లో నైపుణ్య శిక్షణ కోసం రూ.68 కోట్లతో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేశామని వివరించారు. పూలే-అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రం, ఆధునిక గ్రంథాలయం ఏర్పాటుకు కూడా ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు.



వచ్చే ఎన్నికల కోసం కాకుండా భావితరాల భవిష్యత్తు కోసం పనిచేసే నాయకులే చరిత్రలో నిలుస్తారని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, తొమ్మిదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమస్యను పరిష్కరించి అర్హులకు హక్కులు కల్పించడం ఆనందంగా ఉందన్నారు. లబ్ధిదారులకు అవసరమైన అభివృద్ధి పనుల్లో జిల్లా యంత్రాంగం సహకరిస్తుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మేయర్ జి.మమత, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, కార్పొరేటర్ రమేష్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో ఘనంగా తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ అలైబలై



**రామాయంపేట, అక్టోబర్ 16 (జనంసాక్షి):** రామాయంపేటలోని మెహర్ సాయి ఫంక్షన్ హాల్‌లో మాజీ ఎంపీపీ గుండా ఎల్లం ప్రత్యేక చొరవతో తెలంగాణ ఉద్యమకారులు, పునర్నిర్మాణ యోధుల ఆత్మీయ అలైబలై, సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి పలువురు ఉద్యమ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకుని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉద్యమ సమయంలో ఎదుర్కొన్న కష్టాలు, సాధించిన విజయాలను నెమరువేసుకున్నారు. ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నాయకులు తమ అనుభవాలను పంచుకున్నారు.

బక్కి వెంకయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు ఏకమై చేసిన పోరాటం వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందన్నారు. సకల జనుల సమ్మెతో ప్రభుత్వ వ్యవస్థలను స్తంభింపజేసి కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చారని గుర్తుచేశారు. బతుకమ్మ సంబరాలు, తెలంగాణ సంస్కృతిని ఉద్యమ ఆయుధాలుగా మలిచి రాష్ట్ర సాధన ఆకాంక్షను ప్రపంచానికి చాటారని పేర్కొన్నారు.

ఉద్యమంలో ఎంతోమంది త్యాగాలు చేసినప్పటికీ, కొద్దిమందికే ఫలాలు దక్కాయన్న అభిప్రాయాన్ని నాయకులు వ్యక్తం చేశారు. పదవులు వచ్చినా రాకపోయినా స్వరాష్ట్ర సాధనే తమ లక్ష్యమని తెలిపారు. సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించేందుకు అందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి వారికి సముచిత న్యాయం చేయాలని కోరారు.

ఉద్యమంలో కీలకంగా పనిచేసిన రమాశర్మ, నర్సింహారెడ్డి, రామచంద్రన్‌తో పాటు వసంతరెడ్డి, రామచంద్రరెడ్డి, షాజలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ఉద్యమకారులను శాలువాలు, పూలదండలతో సన్మానించారు. భవిష్యత్తులో ఉద్యమకారుల సంక్షేమం కోసం ఐక్యంగా పోరాడాలని నిర్ణయించారు. చివరగా జై తెలంగాణ నినాదాలతో కార్యక్రమాన్ని ముగించారు.

## సిర్గాపూర్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు




**సిర్గాపూర్, అక్టోబర్ 16 (జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను సిర్గాపూర్ మండల కేంద్రంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు మహిళలు రంగురంగుల చీరలు ధరించి, గునుగు, తంగేడు, బంతి, చామంతి పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి వేడుకల్లో పాల్గొన్నారు.

బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ ఆటపాటలతో సందడి చేశారు. సద్దుల బతుకమ్మ నినాదాలతో మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. సాయంత్రం బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.

ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం నాయకులు మాట్లాడుతూ బతుకమ్మ కేవలం పూల పండుగ మాత్రమే కాదని, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. పండుగ సందర్భంగా అన్ని వర్గాల మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సదాశివపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..



- ముఖ్యఅతిథిగా పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి



**సదాశివపేట, అక్టోబర్ 16(జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రత్యేకగా నిలిచే బతుకమ్మ పండుగను సదాశివపేట పురపాలక సంఘం ప్రాంగణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పురపాలక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో టీజీఐఐసీ మాజీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి, మహిళ కౌన్సిలర్ లు,అధికారులతో కలిసి పాల్గొని బతుకమ్మకు పూజలు నిర్వహించి, బతుకమ్మ ఆడిపాడారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో పూలతో జరుపుకునే అరుదైన పండగ బతుకమ్మ అని పేర్కొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, సాంస్కృతిక వైభవానికి ప్రతికగా నిలుస్తుంది అన్నారు. బతుకమ్మను తెలంగాణ ఇంటి మహాలక్ష్మి భావిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శివాజీ, మున్సిపల్ అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా PP9 ఛానెల్ 5వ వార్షికోత్సవం







**నారాయణఖేడ్, అక్టోబర్ 16 (జనంసాక్షి):** ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న PP9 యూట్యూబ్ న్యూస్ ఛానెల్ ఐదో వార్షికోత్సవాన్ని నారాయణఖేడ్‌లోని కార్తికేయ రెస్టారెంట్‌లో ఘనంగా నిర్వహించారు. విద్యావేత్త కృష్ణకుమార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 2021 అక్టోబర్ 16న "ఆలోచన ఆచరణలో పెడదాం" నినాదంతో ప్రారంభమైన ఛానెల్ ఐదేళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ పొట్టి ప్రవీణ్ కుమార్‌ను అతిథులు అభినందించారు. ప్రజా సమస్యలను ప్రజల దృష్టికి తీసుకురావడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ఛానెల్ మరింత అభివృద్ధి చెంది ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఆకాంక్షించారు. ఐదేళ్ల ప్రయాణంలో సహకరించిన అందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## స్వీపర్లకు పని భద్రత కల్పించాలి



**రాజోళి, అక్టోబర్ 16 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్ కార్మికులకు పని భద్రత కల్పించి, నెలనెలా సక్రమంగా వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. శుక్రవారం రాజోలి మండల కేంద్రంలో స్వీపర్లతో సమావేశం నిర్వహించి, ఎంపీడీవో, ఎంఈవోలకు వినతిపత్రం అందజేశారు. వేతనాల చెల్లింపులో జాప్యం, సామాజిక భద్రత పథకాల అమలులో నిర్లక్ష్యంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ డి. లక్ష్మన్న, స్వీపర్ కార్మికులు పాల్గొన్నారు.

## 51 లక్షల కొత్త నోట్లతో అలంకరణ



**వడ్డేపల్లి, అక్టోబర్ 16 (జనంసాక్షి):** వడ్డేపల్లి దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా శాంతినగర్లో కొలువైన వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయంలో శుక్రవారం రోజు అమ్మవారు మహాలక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 51 లక్షల 51 వేల 515 రూపాయల కొత్త నోట్లతో అమ్మవారిని అందంగా అలంకరించారు. ఈ అలంకరణ చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు శుక్రవారం అమ్మవారి విశేష దినం పురస్కరించుకొని ఉదయం సాయంత్రం కుంకుమార్చన అభిషేకాలు నిర్వహించారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం అల్పాహారం అందజేశారు మహిళలు చిన్నారులు ఆలపించిన అమ్మవారి గీతాలు అందరినీ అలరించాయి పూజా కార్యక్రమాలలో భక్తిశ్రద్ధలతో పాల్గొని సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటున్న మహిళలకు చిన్నారులకు డిప్ ద్వారా ప్రోత్సాహకాలను అందజేశారు

## పోలీసు కార్యాలయంలో పూల పండుగ సందడి...

- కలెక్టర్ దంపతులు, ఎస్పీ పరితోష్ పంకజ్ హాజరు







**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 16(జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో మహిళలు సంప్రదాయ దుస్తుల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మ పాటలు, ఆటపాటలు, కోలాటాలతో పోలీసు కార్యాలయ ప్రాంగణం సందడిగా మారింది. పోలీసు కుటుంబ సభ్యులంతా ఒకచోట చేరి ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంతోపాటు పోలీసు కుటుంబాల మధ్య ఆత్మీయత, ఐక్యతను పెంపొందించడమే లక్ష్యంగా ఈ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి, సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా పోలీసు అధికారులు, తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడా ప్రతిభకు వనపర్తి ఛాంపియన్స్ కప్ వేదిక

**ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవకాశాలు: స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి**





**వనపర్తి, అక్టోబర్ 16 (జనంసాక్షి):** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను వెలికితీసేందుకు వనపర్తి ఛాంపియన్స్ కప్–2026 ఎంతో ఉపయోగపడుతుందని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి అన్నారు. విద్యార్హతలు, వయస్సుతో సంబంధం లేకుండా అన్ని మండలాల క్రీడాకారులకు అవకాశం కల్పించేలా పోటీలు నిర్వహించాలన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆలోచన అభినందనీయమని పేర్కొన్నారు.

వనపర్తి జిల్లా చరిత్రలో తొలిసారిగా 15 మండలాల క్రీడాకారులతో నిర్వహిస్తున్న వనపర్తి ఛాంపియన్స్ కప్–2026 క్రీడా పోటీలను శుక్రవారం వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో శివసేనారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ డి.సునీతారెడ్డితో కలిసి ప్రారంభించారు. దసరా పండుగను పురస్కరించుకొని పండుగ వాతావరణంలో క్రీడా సంబరాలు ప్రారంభమయ్యాయి.

ప్రారంభోత్సవంలో భాగంగా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి టగ్ ఆఫ్ వార్ పోటీలో పాల్గొని ఉత్సాహం నింపారు. ప్రజాప్రతినిధుల బృందం, జిల్లా పరిపాలనా యంత్రాంగం రెండు జట్లుగా ఏర్పడి తాడులాగుడు పోటీలో తలపడ్డారు. అనంతరం కొత్తకోట, రేవల్లి మండలాల జట్ల మధ్య క్రికెట్ పోటీలను టాస్ వేసి ప్రారంభించారు. ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలో వాలీబాల్, ఫుట్‌బాల్, కబడ్డీ, క్యారమ్స్, చెస్ పోటీలను సైతం ముఖ్య అతిథులు ప్రారంభించారు.

వాలీబాల్‌లో వనపర్తి–పానగల్, కబడ్డీలో పానగల్–చిన్నంబావి, ఫుట్‌బాల్‌లో అమరచింత–గోపాల్‌పేట జట్లు తలపడ్డాయి. చెస్‌లో కలెక్టర్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరచగా, క్యారమ్స్‌లో జిల్లా ఎస్పీ సునీతారెడ్డి తన ఆటతీరుతో ఆకట్టుకున్నారు.

## ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల పోరాటానికి సీపీఐ అండ

- ఉద్యోగాలను క్రమబద్ధీకరించే వరకు పోరాటం కొనసాగించాలి: రమేష్



**వనపర్తి రూరల్, అక్టోబర్ 16 (జనంసాక్షి):** ఉద్యోగుల సమస్యలు పోరాటాలతోనే పరిష్కారమవుతాయని సీపీఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ అన్నారు. వనపర్తి పట్టణంలోని మర్రికుంట ధర్నా చౌక్‌లో నిరవధిక సమ్మె చేస్తున్న ఎన్‌హెచ్ఎం ఉద్యోగులకు శుక్రవారం సీపీఐ తరఫున మద్దతు ప్రకటించారు. జిల్లాలో 280 మంది ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు మూడు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు సిబ్బందికి తక్కువ వేతనాలు చెల్లించడం అన్యాయమని పేర్కొన్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు వైద్య సేవలందించిన ఉద్యోగుల సేవలను ప్రభుత్వం గుర్తించాలని కోరారు.

ఇతర రాష్ట్రాల్లో ఎన్‌హెచ్ఎం ఉద్యోగాలను క్రమబద్ధీకరించినప్పుడు తెలంగాణలో ఎందుకు సాధ్యం కాదని ప్రశ్నించారు. ఎన్నికల హామీలను నెరవేర్చి, ఉద్యోగాలను క్రమబద్ధీకరించడంతో పాటు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం కొనసాగించాలని, ఉద్యోగులకు సీపీఐ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

కార్యక్రమంలో సీపీఐ నాయకులు, ఎన్‌హెచ్ఎం జేఏసీ ప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## భూగర్భ జలాల పెంపే లక్ష్యం

- అల్లాపూర్‌లో ఇంకుడు గుంతల నిర్మాణంపై అవగాహన
- ఇంకుడు గుంత నిర్మించుకుంటే రూ.1,000 ప్రోత్సాహకం



**మునిపల్లి, అక్టోబర్ 16 (జనంసాక్షి):** వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడమే లక్ష్యంగా మునిపల్లి మండలం అల్లాపూర్ గ్రామంలో ఇంటింటా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నీటి మట్టాలు తగ్గుతున్న నేపథ్యంలో ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంత నిర్మించుకోవాలని అధికారులు, ప్రజాప్రతినిధులు సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి, ఏపీఓ, సర్పంచ్ నారాయణ యాదవ్, ఉపసర్పంచ్ బాబూ సాబ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.

సర్పంచ్ నారాయణ యాదవ్ మాట్లాడుతూ, ఇంటి వద్ద ఇంకుడు గుంత నిర్మించుకున్న వారికి రూ.1,000 ప్రోత్సాహకం అందిస్తామని ప్రకటించారు. గ్రామంలో ఎక్కువ మందిని చైతన్యపరిచే వారికి మొదటి బహుమతిగా రూ.10,000, రెండో బహుమతిగా రూ.5,000, మూడో బహుమతిగా రూ.2,500 అందజేస్తామన్నారు.

అల్లాపూర్‌ను జల సంరక్షణలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, వందశాతం ఇంకుడు గుంతల నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు.